WWW.TELUGUJYOTHIDAILY.COM
www.epaperteluguјyothidaily.com
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 40 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | సోమవారం 15 జూన్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

TJ99 NEWS
అనుక్షణం జనం కోసం

విలేకరులు కావలెను
తెలుగు జ్యోతి
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వెలుబడుతున్న తెలుగు దినపత్రికలో పనిచేయుటకు జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు నియోజకవర్గాల వారిగా ఆర్సి ఇన్చార్జీలు మండలాల వారీగా విలేకరులు కావలెను అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి...?
97009 59506

# నేను చెప్పినా.. నిర్లక్ష్యమేనా?



- వర్షాకాల సన్నద్ధతలో సమన్వయ లోపం: అధికారులపై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్
- జూన్ 9న వర్షంతో 'క్యూర్'లో రోడ్లపై భారీ వరద.. ట్రాఫిక్ జామ్
- వాతావరణ శాఖ హెచ్చరించినా సిబ్బంది అప్రమత్తం కాలేదు
- మున్సిపల్, పోలీసు అధికారుల మధ్య తీవ్ర సమన్వయ లోపం ఉందన్న సీఎం
- బాధ్యులైన అధికారులపై చర్యలకు సీఎస్, డీజీపీకి ఆదేశం
- ఇకపై వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని స్పష్టీకరణ
- అధికారులు, పోలీసులు రోడ్లపై ఉండాల్సిందేనని, అవసరమైతే తానూ రోడ్డు మీదకి వస్తానన్న ముఖ్యమంత్రి
- అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలకు హెచ్చరిక

హైదరాబాద్

కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో జూన్ 9న భారీ వర్షం కారణంగా ఏర్పడిన పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సైబరాబాద్‌తో పాటు అనేక ప్రాంతాల్లో రోడ్లను వరద ముంచెత్తి గంటల తరబడి ట్రాఫిక్ జామ్ కావడం, నగరవాసులు ఇబ్బందులు పడటంపై మండిపడ్డారు. వర్షంతో పలుచోట్ల చెట్లు కూలిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని చెప్పారు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ మున్సిపల్, పోలీసు, ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తం కాలేదన్నారు. వర్షాకాల సన్నద్ధతపై జూన్ 1న సమీక్ష సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని చెప్పడంతో పాటు తాను అనేక సూచనలు చేశానని..అయినప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 9వ తేదీన వర్షం సమయంలో, ఆ తర్వాత మున్సిపల్, పోలీసు అధికారుల మధ్య సమన్వయం లోపించిందన్నారు. ఈ పరిస్థితికి గల కారణాలను విశ్లేషించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్‌లను ఆదేశించారు. మరోసారి ఇలాంటి పరిస్థితి తలెత్తితే కఠిన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి ఆదివారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. 'అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. ఇకపై వర్షాల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు - మిగతా3లో

## భారతదేశానికి ఎలాంటి సంక్షోభం లేదు



- కానీ రాహుల్ ప్రజల్లో భయాలు సృష్టిస్తున్నారు
- మోదీని విమర్శించే నెపంతో ప్రజల విజయాలను రాహుల్ తక్కువ చేసి మాట్లాడుతున్నారు
- కాంగ్రెస్ అగ్రనేతపై మండిపడిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- కరోనా, పశ్చిమాసియా సంక్షోభం వంటి సవాళ్లు ఎదురైనా భారత్ అద్భుతమైన ప్రగతిని సాధించింది

## అమెరికా ఆదేశాలను మోదీ పాటిస్తున్నారు



- ప్రధానిపై రాహుల్ గాంధీ ఫైర్
- భారతీయుల మరణానికి కారణమైన అమెరికా కనీసం క్షమాపణలు కూడా చెప్పలేదు
- పైగా ఆదేశాలు జారీ చేస్తోంది
- సార్వభౌమాధికారం ఉన్న ఏ దేశమైనా ఇలాంటి భాషను సహిస్తుందా
- మోదీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు

## మీనాక్షికి సీఎం రేవంత్ వెన్నుపోటు పొడిచారు

- "రేవంత్ పాలనకు సగం సమయం ముగిసింది
- రేవంత్ సినిమాకు ఇంటర్వెల్ అయిపోయింది
- ఇక శుభం కార్డే. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది
- కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు"



హైదరాబాద్

మీనాక్షి నటరాజన్‌కు రేవంత్ వెన్నుపోటు పొడిచారంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతూ.. మీనాక్షి నటరాజన్‌పై రేవంత్ దొంగ కేసులుపెట్టించారని.. ఇక్కడి కేసు విషయాలు రేవంత్.. బీజేపీ నేతలకు చెప్పారంటూ ఆరోపించారు. "రేవంత్ పాలనకు సగం సమయం ముగిసింది. రేవంత్ సినిమాకు ఇంటర్వెల్ - మిగతా3లో

## శివసేన (యూబీటీ)లో చీలిక 'ఆపరేషన్ టైగర్'పై పార్టీ ఏమందంటే



- "మా 9 మంది ఎంపీలు అందరూ కలిసికట్టుగానే ఉన్నారు
- 'ఆపరేషన్ టైగర్' పేరుతో జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దు"
- మేము 'ఆపరేషన్ వూల్ఫ్' ప్రారంభించనున్నాం

## ఈ ఎక్స్‌ప్రెస్ ఆగేదేలేదు

- 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రపంచం కోసం సాంకేతికను అభివృద్ధి చేయండి
- భారత్ వేగంగా, విస్తృత స్థాయిలో ఆవిష్కరణలు చేస్తోంది
- స్థిరమైన భవిష్యత్తు కోసం ఆవిష్కరణలు చేస్తోంది
- భారత్-ఫ్రాన్స్ మధ్య ప్రత్యేక భాగస్వామ్యం ఉంది
- ఇందులో నమ్మకం, ఆవిష్కరణ, స్ఫూర్తి, ఉమ్మడి దార్శనికత ఉన్నాయి



## అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం బ్రేక్‌ఫాస్ట్



- విద్యార్థులకు రేవంత్ సర్కార్ అదిరిపోయే గుడ్‌న్యూస్..
- వేసవి సెలవులు ముగించుకొని.. మళ్లీ స్కూల్ బాట పట్టనున్న విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అదిరిపోయే శుభవార్త
- ఈ విద్యా సంవత్సరం నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించబోతుంది
- ఇందుకు సంబంధించి ఇప్పటికే విద్యాశాఖ అన్ని ఏర్పాటు
- అన్ని స్కూళ్లలో సోమవారం నుంచి ఈ పథకం ప్రారంభం

హైదరాబాద్

సుదీర్ఘ వేసవి విరామానికి తెరపడింది. సరికొత్త ఆశలు, ఆశయాలతో తెలంగాణ వ్యాప్తంగా సోమవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. దాదాపు 50 రోజుల పాటు సెలవుల మజాను ఆస్వాదించిన విద్యార్థులు. సోమవారం నుంచి మళ్లీ పుస్తకాల సంచులు సర్దుకుని క్లాస్‌రూమ్‌ల వైపు అడుగులు వేయనున్నారు. విద్యార్థుల రాకతో ఇన్నాళ్లూ నిశ్శబ్దంగా ఉన్న స్కూల్ ఆవరణలన్నీ మళ్లీ - మిగతా3లో

## మెజారిటీ సాధన దిశగా ఎన్‌డీఏ అడుగులు

- రాజ్యసభలో 2/3 మెజారిటీ దిశగా ఎన్‌డీఏ
- మరి లోక్‌సభ మాటేమిటి?
- లోక్‌సభలో మాత్రం ఆ మ్యాజిక్ ఫిగర్‌కు ఎన్‌డీఏ కూటమి ఇంకా దూరంలోనే ఉంది.
- టీఎంసీలో తలెత్తిన అంతర్గత తిరుగుబాటు బలాన్ని చేకూర్చే అవకాశం ఉంది.



హైదరాబాద్

బంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌లో మొదలైన తిరుగుబాటు, కేంద్రంలోని అధికార ఎన్?డీఏ కూటమికి పార్లమెంట్‌లో కలిసిరానుంది. కీలకమైన రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించుకోవడానికి అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ సాధన దిశగా ఎన్‌డీఏ అడుగులు వేస్తోంది. తాజాగా జరిగిన రాజ్యసభ ఎన్నికలు, టీఎంసీ ఎంపీల రాజీనామాలతో ఎగువ సభలో ఎన్‌డీఏ బలం పెరిగి మూడింట రెండొంతుల మెజార్టీకి చేరువైంది. లోక్‌సభలో మాత్రం ఆ మ్యాజిక్ ఫిగర్‌కు ఎన్‌డీఏ కూటమి ఇంకా దూరంలోనే ఉంది. పార్లమెంటు ఉభయ సభల్లోనూ మూడింట రెండొంతుల మెజారిటీని సాధించేందుకు ప్రయత్నిస్తున్న ఎన్‌డీఏకు, టీఎంసీలో - మిగతా2లో

# ప్రసాద్స్ ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయం, అభినందనీయం: ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ..





**తెలుగుజ్యోతి, మియాపూర్ జూన్ 14:** మియాపూర్ కేంద్రంగా గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక కార్యక్రమాలు చేపట్టిన ప్రసాద్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను కొనియాడిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆదివారం నాడు ఆర్ వి అవనీంద్ర గేటెడ్ కమ్యూనిటీ లొ 18వ ఉచిత మెగా హెల్త్ కార్యక్రమం ప్రసాద్స్ ఫౌండేషన్ ఏర్పాటు చేసినారు . ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ,డైరెక్టర్ రమాదేవి ,డైరెక్టర్ అండ్ చీఫ్ కోఆర్డినేటర్ లీలా ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంపులో ఎమ్ ఎల్ ఏ అరెకపూడి గాంధీ ప్రారంభించారు .ఈ మేగా హెల్త్ క్యాంపులో అన్ని రకాల ఆరోగ్య పరిక్షలు ఈసీజీ, 2డి ఎకో క్యాన్సర్ స్క్రీనింగ్, బిపి , రక్త పరీక్షలు, డెంటల్, ఐ,అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు . ప్రసాద్స్ ఫౌండేషన్ మెడి కవర్ హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచితంగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ ఆరోగ్యమే శ్రీరామరక్ష ముందస్తుగా అన్ని ఆరోగ్య పరీక్షలు చేపించి హెల్త్ ఫర్ ఆల్ అనే నినాదంతో మియాపూర్ పరిసర ప్రాంతాల్లో చక్కటి సమాజ సేవ చేస్తున్న ప్రసాద్ ఫౌండేషన్ ఒక ఉదాహరణ అని కొనియాడారు .ఈ సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ వారు చేస్తున్నటువంటి సామాజిక కార్యక్రమాలు విద్యార్థులకు బుక్స్, అనాథాశ్రయాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ పంపిణీ , కరోనా సమయం లొ నిత్యావసర వస్తువులు, స్వైన్ ఫ్లూ మందులు, కరోనా వ్యాక్సిన్స్, స్కూల్లో ఉచిత ఎగ్జామ్ కిట్లు, మహిళా సాధికారత కోసం కుట్టు మిషన్ లు, వెట్ గ్రైండర్స్, తోపుడు బళ్లు, గొడుగులు, తోపుడు బళ్లకు సోలార్ లైట్స్, వంటి అనేక కార్యక్రమాలతో విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు ప్రసాద్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్ , ఫౌండేషన్ సభ్యులు వినోద్ చౌదరి ,ఎంఆర్కె చౌదరి , శ్రీ కాంత్, శ్రీను చౌదరి, బాలు, చిన్నా,పెద్దబాబు, భాష , రవి, తులసి, యశ్వంత్, సుబ్బా రావు, శ్రీనివాస్, ప్రసాద్, ఆర్ వి అవనీంద్ర అసోసియేషన్ సభ్యులు సంపత్ , పి వి చంద్ర శేఖర్, శ్రీ బాలాజీ నారాయణ , నవీన్ కుమార్, డి. శివ కోటేశ్వర రావు, ఏం. పార్థసారథి, తదితర సభ్యులు పాల్గొన్నారు, లాగా ర్డేనియా అపార్ట్మెంట్ సభ్యులు ప్రసాద్, ప్రవీణ్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు,పెద్ద సంఖ్య లొ మహిళలు , మరియు పురుషులు పాల్గొన్నారు. మొత్తం 286 మంది ఆరోగ్య పరీక్షలు చేయించు కున్నారు. ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ , చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, పరీక్షలు నిర్వహించిన హాస్పిటల్ వైద్యులు మరియు సిబ్బందికి, అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇక్కడ ఉన్న అసోసియేషన్ సభ్యులకు మీకు ఎలాంటి అవసరం వచ్చినా మేము అందుబాటులో ఉంటామని, మీకు ఎప్పుడు సమయం కావాలన్నా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ అందుబాటులో ఉంటారు అని తెలిపారు.

# సుమధుర వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్ 2026





**తెలుగు జ్యోతి 14** హైదరాబాద్‌లిహైదరాబాద్‌లో జరిగిన గ్రాండ్ అవార్డ్స్ వేడుకకు ఆంధ్రప్రదేశ్ మంత్రి టి. జి. భరత్ మరియు మాజీ ఎంపీ టి. జి. వెంకటేష్ హాజరులి

**హైదరాబాద్, జూన్ 14, 2026:**
మనేపల్లి జ్యువెలర్స్ సమర్పణలో, మరియు స్నో కింగ్‌డమ్ సహ-స్పాన్సర్‌షిప్‌తో నిర్వహించిన సుమధుర వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్ ఫర్ మెన్ 2026 11వ ఎడిషన్ హైదరాబాద్ గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ప్రధాన కన్వెన్షన్‌లో ఘనంగా జరిగింది. ఆర్య వైశ్య సమాజంలో శ్రేష్ఠత, నాయకత్వం మరియు వారసత్వాన్ని గౌరవించేందుకు ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, నిపుణులు, దాతలు మరియు సామాజిక నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఆహార శుద్ధి శాఖ మంత్రి టి. జి. భరత్ మరియు మాజీ పార్లమెంట్ సభ్యుడు, సీనియర్ పారిశ్రామికవేత్త టి. జి. వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు అవార్డు గ్రహీతలను అభినందించారు మరియు ఆర్థిక వృద్ధి, వ్యవస్థాపకత, దాతృత్వం, సామాజిక అభివృద్ధికి ఆర్య వైశ్య సమాజం చేస్తున్న కృషిని కొనియాడారు. వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్ నిర్వహించిన ఈ వేడుకలో వ్యాపారం, వ్యవస్థాపకత, ఆరోగ్య సంరక్షణ, సైన్స్, టెక్నాలజీ, ప్రచురణ, వినోదం, పునరుత్పాదక ఇంధనం మరియు సమాజ సేవ రంగాలలో గణనీయమైన సేవలందించిన వ్యక్తులు మరియు కుటుంబాలను గుర్తించారు. తరాల తరబడి వ్యాపార శ్రేష్ఠత, కుటుంబ విలువలు, దాతృత్వం మరియు సమాజ సేవను కాపాడిన కుటుంబాలు మరియు సంస్థలను గౌరవిస్తూ ప్రారంభించిన వైశ్య ఫ్యామిలీ లెగసీ అవార్డ్స్ ఈ సాయంత్రం ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్ వ్యవస్థాపకుడు ఎమ్మాడి శివకుమార్ మాట్లాడుతూ, "సాధకులను గుర్తించడం, స్ఫూర్తిదాయక ప్రయాణాలను సంబరం చేసుకోవడం, కాలపరీక్షకు నిలిచిన విలువలు మరియు సేవలందించిన కుటుంబాలను గౌరవించడం కోసం వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్‌ను రూపొందించాం. ఈ ఏడాది ఎడిషన్‌కు లభించిన అనూహ్య స్పందన మన సమాజ బలం, ఐక్యత మరియు వ్యవస్థాపక స్ఫూర్తిని ప్రతిబింబిస్తోంది. శ్రేష్ఠతను ప్రేరేపించి భవిష్యత్ తరాలకు సాధికారత కల్పించే వేదికలను మేము నిర్మిస్తూనే ఉంటాం" అని అన్నారు. సుమధుర గ్రూప్ డైరెక్టర్ -- ఆపరేషన్స్ నవీన్ కుమార్ గుండా మాట్లాడుతూ, "సమాజానికి శ్రేష్ఠత, నాయకత్వం మరియు అర్థవంతమైన సేవలను అందించే వేదికకు మద్దతు ఇవ్వడం మాకు గర్వకారణం. భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చే విజయాలు మరియు విలువలు కలిగిన వ్యక్తులు, కుటుంబాలను గౌరవించే ప్రతిష్ఠాత్మక వేదికగా వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్ నిలిచాయి. శ్రేష్ఠత, వారసత్వం మరియు సమాజ గౌరవాన్ని బలపరిచే ఈ కార్యక్రమంతో అనుబంధం కలిగి ఉండటం మాకు సంతోషంగా ఉంది" అని తెలిపారు. ఈ వేడుకలో జ్యూరీ అవార్డ్స్, ఫ్యామిలీ లెగసీ అవార్డ్స్ మరియు మోస్ట్ పాపులర్ వైశ్య మెన్ పబ్లిక్ ఓటింగ్ అవార్డ్స్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సాధకులు మరియు వారసత్వ కుటుంబాలను సత్కరించారు.

**జ్యూరీ అవార్డ్స్ 2026**
- **రమేష్ గెల్లి --** వ్యాపార నాయకత్వానికి జీవితకాల సాఫల్య పురస్కారం
- **అద్వైత్ దుద్దు --** బిజినెస్‌మ్యాన్ ఆఫ్ ది ఇయర్
- **అవంతిక బై గంగాస్ --** బిజినెస్ లీడర్ ఆఫ్ ది ఇయర్ (హాస్పిటాలిటీ)
- **నిఖిల్ రంజన్ --** ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్
- **డా. సోమనాథ్ గుప్తా --** డాక్టర్ ఆఫ్ ది ఇయర్
- **లోగేష్ జయ రామన్ --** సైంటిస్ట్ ఆఫ్ ది ఇయర్-
**సశీంద్ర కుమార్ --** సెమీకండక్టర్ లీడర్ ఆఫ్ ది ఇయర్
- **డి. వి. మంజునాథ --** రెన్యూవబుల్ ఎనర్జీ లీడర్ ఆఫ్ ది ఇయర్
- **రవికృంది శ్రీనివాస్ --** పబ్లిషర్ ఆఫ్ ది ఇయర్
- **శ్రీధర్ ఒబిలిశెట్టి --** స్టార్ట్-అప్ ఆఫ్ ది ఇయర్
- **శ్రీరామ్ సిద్ధార్థ్ కృష్ణ --** యాక్టర్ ఆఫ్ ది ఇయర్

**వైశ్య ఫ్యామిలీ లెగసీ అవార్డ్స్ 2026**
- **తోడుపునూరి కుటుంబం --** బిజినెస్ కంటిన్యుయిటీ ఎక్సలెన్స్, హైదరాబాద్
- **చీకోటి కుటుంబం --** బిజినెస్ కంటిన్యుయిటీ ఎక్సలెన్స్, హైదరాబాద్
- **దివంగత శ్రీ కొణిజేటి వెంకటరత్నం కుటుంబం** -- ఫ్యామిలీ యూనిటీ ఎక్సలెన్స్, హైదరాబాద్
- **ఐతా బెల్లా కుటుంబం --** బిజినెస్ కంటిన్యుయిటీ ఎక్సలెన్స్, తమిళనాడు
- **గ్రెండే కుటుంబం --** బిజినెస్ ఛారిటీ కంటిన్యుయిటీ ఎక్సలెన్స్, తమిళనాడు
- **అంబికా అగరబత్తి కుటుంబం --** బిజినెస్ కంటిన్యుయిటీ ఎక్సలెన్స్, ఆంధ్రప్రదేశ్
- **కె.సి. పుల్లయ్య ఫౌండేషన్ --** సోషల్ సర్వీస్ ఏ కమ్యూనిటీ ఎక్సలెన్స్

**మోస్ట్ పాపులర్ వైశ్య మెన్ 2026**
- **విజేత --** రమేష్ కనమర్లపూడి
- **రన్నర్-అప్ 1 --** ప్రసాద రావు వాబిలిశెట్టి
- **రన్నర్-అప్ 2 --** వీర ప్రతాప్ ఎమ్మిడి
- **టాప్ 4 --** కిషోర్ బోలిశెట్టి
- **టాప్ 5 --** నారాయణ రావు చక్కా

మనేపల్లి జ్యువెలర్స్, ౹రూఖ, మరియు స్నో కింగ్‌డమ్ ప్రతినిధులు అవార్డు గ్రహీతలను అభినందించారు మరియు సాధకులు, వ్యవస్థాపకులు, నిపుణులు, సమాజ నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ప్రత్యేక వేదికను సృష్టించినందుకు నిర్వాహకులను ప్రశంసించారు. సుమధుర గ్రూప్, మనేపల్లి జ్యువెలర్స్, ౹రూఖ, స్నో కింగ్‌డమ్, స్పాన్సర్లు, భాగస్వాములు, జ్యూరీ సభ్యులు, వాలంటీర్లు, మీడియా ప్రతినిధులు మరియు ఈ కార్యక్రమం ఘన విజయానికి సహకరించిన పాల్గొనేవారందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. సన్మాన వేడుకలు, నెట్‌వర్కింగ్ సెషన్లు మరియు నాయకత్వం, వ్యవస్థాపకత, వారసత్వం, సమాజ గర్వాన్ని ప్రదర్శించే సంబరాలతో సాయంత్రం ముగిసింది.

## విద్యార్థులకు, పాఠశాలల యాజమాన్యాలకు

**శుభాకాంక్షలు - త్రిమూర్తులు పొన్నాడ..**



**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి జూన్ 14:** నేటి నుండి ప్రారంభం కానున్న 2026-27 విద్యా సంవత్సరానికి అన్ని పాఠశాలల యాజమాన్యాలకు, ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మరి యు తల్లిదండ్రులకు శేరిలింగం పల్లి మండల గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి లయన్ డా. పొన్నాడ త్రిమూర్తులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త విద్యా సంవత్సరం ప్రతి విద్యార్థికి నూతన ఆశ యాలు, లక్ష్యాలు, అవకాశాలను తీసుకురావాలని కోరుకుంటున్నాము. విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదువు కొని విద్య, క్రీడా, సాంస్కృతిక రంగాలలో విశేష విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నామనీ పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులకు సురక్షి తమైన, నాణ్యమైన విద్యా వాతావరణాన్ని అందిస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని కోరుతున్నామన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రతి పాఠశాలకు, ప్రతి విద్యార్థికి విజయవంతంగా, ఫలవంతంగా ఉండాలని ఆశిస్తూ అందరికీ శుభాకాం క్షలు తెలిపారు.

## బుక్స్ పేరుతో పేరెంట్స్‌పై భారం.. నారాయణ, శ్రీ చైతన్య వంటి ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు ఎప్పుడు

**ఒకటే బుక్స్ ఒకటి సిలబస్ ప్రైవేట్ బుక్స్ అవసరం లేదు**

**పేరెంట్స్ పై ఒత్తిడి చేస్తున్న నారాయణ శ్రీ చైతన్య కాలేజీలు**

**వికారాబాద్ జిల్లా బ్యూరో వి వెంకటేష్ చారి**



**తెలుగు జ్యోతి న్యూస్,,** హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో నారాయణ, శ్రీ చైతన్య వంటి కొన్ని ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలు విద్యార్థుల తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అవసరం లేని బుక్ సెట్‌లను తప్పనిసరిగా కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని పలువురు పేరెంట్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలతో పాటు రూ.12,000 నుంచి రూ.15,000 వరకు విలువ చేసే అదనపు బుక్స్ ప్యాకేజీలను కొనుగోలు చేయాలని సూచిస్తూ, బుక్స్ తీసుకోకపోతే తరగతులకు హాజరు కావద్దని లేదా ఇతర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కొందరు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే అధిక ఫీజులతో సతమతమవుతున్న మధ్యతరగతి, పేద కుటుంబాలపై ఈ అదనపు బుక్ ఖర్చు మరింత భారంగా మారిందని వారు చెబుతున్నారు. ఒకే సిలబస్ ఉన్నప్పటికీ ఖరీదైన ప్రైవేట్ బుక్స్ కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయడం సరైంది కాదని పేరెంట్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని, అవసరం లేని బుక్స్‌ను బలవంతంగా విక్రయించే విధానాలకు అడ్డుకట్ట వేయాలని విద్యార్థి సంఘాలు, సామాజిక సంస్థలు మరియు పలువురు తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. "విద్య వ్యాపారం కాకూడదు.. విద్యార్థుల భవిష్యత్తు పేరుతో తల్లిదండ్రులపై అదనపు భారం మోపకూడదు" అంటూ సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. గమనిక: పై కథనంలో పేర్కొన్న అంశాలు తల్లిదండ్రులు మరియు ఇతరుల నుంచి వినిపిస్తున్న ఆరోపణల ఆధారంగా రూపొందించబడ్డాయి. సంబంధిత విద్యాసంస్థల స్పందన లేదా అధికారిక విచారణ అనంతరం పూర్తి వాస్తవాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది.

## వెంకమ్మగూడ గ్రామదేవతల రెండో వార్షికోత్సవం వేడుకల్లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ గొర్ల పల్లి అశోక్,



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 14** నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో గ్రామదేవతల రెండో వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించడంతో పాటు అమ్మవార్లకు వైభవంగా ఊరేగింపు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సుఖశాంతులు,పంటల సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రజనీత వీరేందర్ గౌడ్, ఉప సర్పంచ్ వడ్డీ యాదయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొని వేడుకలను విజయ వంతం చేశారు.గ్రామదేవతల వార్షికోత్సవం సందర్భంగా వెంకమ్మగూడ గ్రామ శోభాయాత్ర భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.

## బండోనిగూడ గుంటి మల్లన్న ఆలయానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అండగా... రూ.3.50 లక్షల విరాళంతో భక్తుల్లో ఆనందం



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 14** నందిగామ మండలంలోని బండోనిగూడ గ్రామంలో నూతనంగా నిర్మితమైన గుంటి మల్లన్న స్వామి దేవాలయ అభివృద్ధికి ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి విశేష సహకారం అందించారు. ఆలయంలో ధ్వజస్తంభం ఏర్పాటు, విగ్రహాల ప్రతిష్ఠాపన కోసం సుమారు రూ.3.50 లక్షల వ్యయంతో అవసరమైన సామగ్రిని అందజేసి భక్తుల ప్రశంసలు అందుకున్నారు.గ్రామ ప్రజల ఆధ్యాత్మిక ఆకాంక్షలకు తోడ్పాటుగా నిలిచిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సహకారంతో ఆలయ నిర్మాణ కార్యక్రమాలు మరింత వేగంగా పూర్తయ్యాయని గ్రామస్తులు తెలిపారు. ధ్వజస్తంభం, విగ్రహాల ఏర్పాటుకు ఆయన అందించిన సహాయం ఆలయ మహోత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ నెల 17వ తేదీన జరగనున్న గుంటి మల్లన్న స్వామి దేవాలయ ప్రారంభోత్సవం మరియు విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బండ మల్లేష్, బండ శ్రీను, బండ రవి, బండ నర్సిమ, బండ కుమార్, జక్కం శ్రీశైలం, జాలగూడెం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి సేవక్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ బ్లడ్ డోనర్ డే

రక్తదాతలను శాలువాలతో సత్కారం -- ప్రశంస పత్రాల ప్రదానం



**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూన్ 14** నిజాం పేట్ ము న్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని ప్రగతి నగర్‌లో శ్రీ వాసవి సేవక్ గ్రూప్ ఆధ్వ ర్యంలో ఇంటర్నే షనల్ బ్లడ్ డోనర్ డే సందర్భంగా రక్తదాతలను ఘనంగా సత్కరించారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణాలను కాపాడిన శ్రీ వాసవి సేవక్ సభ్యులు మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నిజాం వంశీ, సాయి కిరణ్, ఫౌండర్ నీరుమల్ల వెంకటేష్, గంగాధర్, బాలాజీ, మనీష్, కిరణ్ కుమార్, చైతన్య , అఖిల్ గుప్తా లని శాలువాలతో సన్మానించి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవక్ చైర్మన్ అల్లాడి మహేశ్ గుప్తా మాట్లాడుతూ, స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అత్యున్నత మానవతా సేవ అని, సమాజంలో ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంపొందించుకుని అవసరమైన సమయంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వంశీ కిషోర్, ఫౌండర్స్ మురళి, వెంకటేష్, శ్రవణ్‌తో పాటు కమిటీ సభ్యులు రవికుమార్ పాల్గొని రక్తదాతలను అభినందించారు. సమాజ సేవలో ఇలాంటి కార్యక్రమాలకు శ్రీ వాసవి సేవక్ సభ్యులు ఎల్లప్పుడూ ముందుంటారని వారు తెలిపారు.

## మాదిగ సంక్షేమ సంఘానికి నూతన సారథి

# ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా కొంగారి శివనందు ఎన్నిక



**తెలుగుజ్యోతి ఫతేనగర్, జూన్ 14:** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోయినపల్లి సర్కిల్, ఫతేనగర్ డివిజన్‌లో మాదిగ సమాజ అభివృద్ధి, సంక్షేమం, హక్కుల సాధన కోసం పనిచేస్తున్న మాదిగ సంక్షేమ సంఘానికి నూతన అధ్యక్షుడిగా కొంగారి శివనందు (నందు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డివిజన్ పరిధిలో నిర్వహించిన సంఘం ప్రత్యేక సమావేశంలో సభ్యులందరూ ఏకాభిప్రాయంతో ఆయన పేరును ప్రతిపాదించి అధ్యక్ష పదవికి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తున్న శివనందు నాయకత్వంలో సంఘం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మాదిగ సమాజానికి సంబంధించిన సమస్యల పరిష్కారం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, విద్యా ప్రోత్సాహం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై సంఘం మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని సభ్యులు తెలిపారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొంగారి శివనందు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలోని ప్రతి కుటుంబానికి సంఘం అండగా నిలిచేలా కృషి చేస్తానని, సభ్యుల సహకారంతో సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫతేనగర్ డివిజన్ మాదిగ సంక్షేమ సంఘం సభ్యులు, పెద్దలు, యువకులు, మహిళా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ఉద్భవించిన దేశోద్ధారకుడు





– డాక్టర్ దాసి నాగరాజు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వర్గం జీడిమెట్ల డివిజన్ అయోధ్య నగర్ లో ఎస్సీ పెద్దలు అంజయ్య వీరేష్ ఆధ్వర్యంలో జరిగిన బస్తీ సంపర్క్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసి నాగరాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల సంక్షేమం గురించి ఉద్భవించిన దేశోద్ధారకుడు అన్నారు. దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలలో కుటుంబ పాలన ఉంటుందని,రాజకీయ అవినీతి లేని ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే అని తెలిపారు.దేశంలో పారదర్శక పాలన కోసం ప్రజలకు సంక్షేమ ఫలాలు అందడం కోసం ఒక్క రూపాయి అవినీతి లేకుండా డిబిటి పద్ధతి ద్వారా సుమారు 37 లక్షల కోట్ల రూపాయలు నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజల ఖాతాలలోనికి పంపించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏ పని కావాలన్నా కమిషన్ల కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంబేద్కర్ అభయహస్తం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి ఇస్తానన్న 12 లక్షలు ఏమైనవో ఎస్సీ బస్తీకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకుడి కాలర్ పట్టుకుని ని లదీయాలన్నారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రవీణ్ బాగ్డి, జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు రాజు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జయశంకర్,బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబెర్ బలరాం, కాంతి, సాయి,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఒకరు చేసిన రక్తదానం ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడగలదు






ఐకాన్ హెల్త్ అండ్ లీగల్ అవేర్నెస్ ఫౌండేషన్ ఛైర్మన్ డా. సీపాన హేమమోహనరావు

**తెలుగు జ్యోతి న్యూస్ అమదాలవలస నియోజకవర్గం:** మీరు దానం చేసే రక్తం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, ఆపరేషన్లు చేసేటప్పుడు లేదా క్యాన్సర్ వంటి పెద్ద వ్యాధులతో బాధపడుతున్న వారికి కొత్త జీవితాన్ని ఇచ్చినవారమవుతారు అని ఐకాన్ హెల్త్ అండ్ లీగల్ అవేర్నెస్ ఫౌండేషన్ ఛైర్మన్ డా. సీపాన హేమమోహనరావు అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐకాన్ హెల్త్ అండ్ లీగల్ అవేర్నెస్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 45 యూనిట్ల రక్తం సేకరించబడింది. ఈ సందర్భంగా ఐకాన్ హెల్త్ అండ్ లీగల్ అవేర్నెస్ ఫౌండేషన్ ఛైర్మన్ డా. సీపాన హేమమోహనరావు మాట్లాడుతూ, రక్తదానం అనేది అత్యున్నత మానవతా సేవ అని, ప్రతి ఆరోగ్యవంతుడు క్రమం తప్పకుండా రక్తదానం చేసి ప్రాణాలను కాపాడే మహత్తర కార్యక్రమంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.అలాగే ఆయన మాట్లాడుతూ, శ్రీకాకుళం జిల్లాలో ప్రతి సంవత్సరం సుమారు 35 వేల యూనిట్ల రక్తం అవసరమవుతుందని తెలిపారు. తలసేమియా బాధితులు, ప్రమాదాల్లో గాయపడిన వారు, రక్తహీనతతో బాధపడుతున్న రోగులు, శస్త్రచికిత్సలు, ప్రసవాలు మరియు ఇతర అత్యవసర వైద్య పరిస్థితుల్లో రక్తం అత్యంత అవసరమని వివరించారు.ఒక రక్తదాత అందించే రక్తం ద్వారా ముగ్గురు వరకు రోగుల ప్రాణాలను రక్షించవచ్చని పేర్కొంటూ, యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు మరియు సామాజిక సేవా సంస్థలు రక్తదాన ఉద్యమాన్ని మరింత విస్తృతంగా చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలోఐకాన్ హెల్త్ అండ్ లీగల్ అవేర్నెస్ ఫౌండేషన్ కార్యదర్శి ఎస్. నితిన్ కుమార్, కోశాధికారి వెంకట ఉష, ట్రస్టీలు చరణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది హర్ష, వైద్యులు డా. పి. తాతయ్య, సపాల కృష్ణారావు మాస్టర్, ఐకాన్ వైద్య సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తలు, యువత మరి యు రక్తదాతలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.రక్తదానం చేసిన దాతలకు డా. సీపాన హేమమోహనరావు ఛైర్మన్ అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా ఐకాన్ హెల్త్ అండ్ లీగల్ అవేర్నెస్ ఫౌండేషన్ ఛైర్మన్ డా. సీపాన హేమమోహనరావు మాట్లాడుతూ, సమాజంలోని పేద, నిరుపేద మరియు అవసరమైన వారికి తమ సంస్థ ద్వారా నిరంతరం సహాయ సహకారాలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఆరోగ్య సేవలు అందరికీ అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, నేత్ర పరీక్షా శిబిరాలు మరియు వివిధ ప్రజారోగ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా, ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు న్యాయ అవగాహన సదస్సులు, మహిళల హక్కులు, బాలల రక్షణ చట్టాలు, వినియోగదారుల హక్కులు, సైబర్ నేరాల నివారణ, వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు.సామాజిక బాధ్యతతో యువతను సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహించడం, రక్తదాన ఉద్యమాన్ని విస్తరించడం, పర్యావరణ పరిరక్షణ, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు మరియు అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు చేపట్టడం కూడా సంస్థ ప్రధాన లక్ష్యాలలో భాగమని తెలిపారు.సమాజంలో ఆరోగ్యం, విద్య, న్యాయ అవగాహన మరియు మానవతా విలువలను పెంపొందించేందుకు ఐకాన్ హెల్త్ అండ్ లీగల్అవేర్నెస్ ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని, ప్రజలందరూ తమ సంస్థ చేపట్టే సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని డా. సీపాన హేమమోహనరావు కోరారు. ఆయన మాట్లాడుతూ, "మానవ సేవే మాధవ సేవ" అనే స్ఫూర్తితో సంస్థ కార్యకలాపాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు.

# ముగిసిన పునర్జన ఫౌండేషన్ మజ్జిగ పంపిణీ





**మజ్జిగ పంపిణీ చివరి రోజు పాల్గొన్న పునర్జన్ ఫౌండేషన్ చైర్మన్ బొమ్మ వెంకటేశ్వర్ రెడ్డి (తాతి రెడ్డి,)**

**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూన్14** నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ మూడు కోతుల బొమ్మ చౌరస్తాలో ఎండాకాలంలో దృష్టిలో పెట్టుకొని పునర్జన్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మ వెంకటేశ్వర రెడ్డి (తాతి రెడ్డి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని 62 రోజులుగా నిర్వహించి ఆదివారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో బొమ్మ వెంకటేశ్వర రెడ్డి (తాటిరెడ్డి) పాల్గొన్నారు . ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకొని దారిన పోయే వాహనదారులకు బాటసారులకు దాహార్తిని తీర్చడానికి పునర్జన్ ఫౌండేషన్ ద్వారా 62 రోజులపాటు మజ్జిగ పంపిణీ, వాసవి లేఔట్ లో ,చలివేంద్రం కాకతీయ హిల్స్లో చలివేంద్రం తెలిపారు రాబోవు కాలంలో ఇలాంటి మేము ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టడానికి మీ అందరి సహాయ సహకారాలు కావాలన్నారు మేము మా ఫౌండేషన్ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతూనే ఉంటామని తెలిపారు ఏదైనా కాలనీలలో సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకుని రావాలని వాటిని మేము పరిష్కరిస్తున్నందుకు కృషి చేస్తామన్నారు. 62 రోజులపాటు మజ్జిగ పంపిణీకి సహకరించిన టీం సభ్యులందరికీ ధన్యవాదాలు తెలి పారు. మా సభ్యులు వారి పనులను కూడా పక్కనపెట్టి రోజుకు ఐదు నుండి 6 గంటల వరకు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి తమ సమయాన్ని కేటాయించినందువల్లే మా మజ్జిగ పంపిణీ కార్యక్రమం విజయవం తమైం దన్నారు ఇక్కడ మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేయడం వలన నిరంతరంగా ఎండలో తిరిగే ఎంతోమందికి దాహార్తిని తీర్చినన్నారు. ఇక్కడ మజ్జిగ తాగిన వారందరూ మమ్మల్ని ఆశీర్వదించారని తెలిపారు సుమారుగా 62 రోజులలో 4 లక్షల పైగా ప్రజలు మజ్జిగను తాగినట్లు తెలిపారు. అనంతరం 62 రోజులపాటు సేవలందించిన కమిటీ సభ్యులకు తదితరులకు శాలువాతో సత్కరించి పునర్జన్ ఫౌండేషన్ మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావూరు మల్లేశ్వరరావు, డాక్టర్ మద్ది నారాయణరెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆది రెడ్డి ,ప్రశాంత్ రెడ్డి, గూడూరు మురళీకృష్ణ, దాసరి మహేష్ ,సందీప్ రెడ్డి,మేడా శ్రీనివాస్,ఆంజనేయ వర్మ, మధుసూదన్ రెడ్డి, రఫీత్, తులసి దాస్, ఇందిరా, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరులను డి ఎన్ టి లో చేర్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు





**జెరిపేటి జైపాల్‌కు ఘన సన్మానం**

**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి :14 జూన్ :** శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్‌లో ఆదివారం (జూన్ 14, 2026) వడ్డెరులను విముక్త జాతులు (డి ఎన్ టి )లో చేర్చినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి వడ్డెర సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఒడ్డెర్లను డి ఎన్ టి లో చేర్చడానికి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్‌కు సంఘం నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ముఖ్యమంత్రిని, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌ను పలుమార్లు కలిసి ఒప్పించి వడ్డెరలను డి ఎన్ టి లో చేర్చడంలో జైపాల్ కీలక పాత్ర పోషించినట్లు నాయకులు పేర్కొన్నారు. సన్మానం అనంతరం జెరిపేటి జైపాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం వడ్డెరులను డి ఎన్ టి నుంచి తొలగించి అన్యాయం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తిరిగి డి ఎన్ టి లో చేర్చడం వడ్డెర జాతికి న్యాయం చేసిన నిర్ణయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వడ్డెర లక్ష్యసాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జెరిపేటి సత్యనారాయణ రాజు, వడ్డెర సంఘం గన్ను దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి అంతయ్య, ముఖ్య సలహాదారు డా. ఓర్సు కృష్ణయ్య, నాయకులు లక్ష్మీనారాయణ, మక్కల వెంటేష్, దండగల రాములు, గోగుల శ్రీశైలం, గోగుల సతీష్ కుమార్, ఈశ్వరయ్య, రాజు, దండవుల నాగరాజు, మల్లేష్, కిరణ్, మారి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీ గార్డెన్ కాలనీలో ఔట్‌లెట్ సమస్యపై

# పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలన





**డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం హామీ**

**వర్షాకాల ముంపు నివారణకు చర్యలు**



**తెలుగుజ్యోతి మాదాపూర్ : 14 జూన్ :** మాదాపూర్ డివిజన్ పరిధిలోని జూబ్లీ గార్డెన్ కాలనీలో నెలకొన్న ఔట్‌లెట్ సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. కాలనీలో డ్రైనేజీ సరిగా లేకపోవడం, ఔట్‌లెట్ కుంచించుకుపోవడం వల్ల మురుగు సమస్య తీవ్రంగా మారిందని ఆయన గుర్తించారు.

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఔట్‌లెట్ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను సరిచేసి కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. వర్షాకాలంలో కాలనీ ముంపుకు గురి కాకుండా వరదనీరు సాఫీగా పారేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మరింతగా డ్రైనేజీ మ్యాన్‌హోల్స్‌ను మరమ్మత్తు చేసి, ఎయిర్‌టెక్ మిషన్ ద్వారా చెత్త పూడికలను తొలగించి నీటి ప్రవాహం నిరంతరంగా సాగేలా చూడాలని అధికారులకు తెలిపారు. అవసరమున్న చోట మ్యాన్‌హోల్స్‌ను పునరుద్ధరించి భవిష్యత్తులో సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాలనీ వాసులకు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని, ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జంగయ్య యాదవ్, రాంచందర్, వర్క్ ఇన్స్పెక్టర్ చారి మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బుక్స్ పేరుతో పేరెంట్స్‌పై భారం.. నారాయణ, శ్రీ చైతన్య వంటి ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు ఎప్పుడు

**ఒకటే బుక్స్ ఒకటి సిలబస్ ప్రైవేట్ బుక్స్ అవసరం లేదు పేరెంట్స్ పై ఒత్తిడి చేస్తున్న నారాయణ శ్రీ చైతన్య కాలేజీలు**

**వికారాబాద్ జిల్లా బ్యూరో వి వెంకటేష్ చారి**




**తెలుగు జ్యోతి న్యూస్,,** హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో నారాయణ, శ్రీ చైతన్య వంటి కొన్ని ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలు విద్యార్థుల తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అవసరం లేని బుక్ సెట్‌లను తప్పనిసరిగా కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని పలువురు పేరెంట్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్య పుస్తకాలతో పాటు రూ. 12,000 నుంచి రూ. 15,000 వరకు విలువ చేసే అదనపు బుక్స్ ప్యాకేజీలను కొనుగోలు చేయాలని సూచిస్తూ, బుక్స్ తీసుకోకపోతే తరగతులకు హాజరు కావద్దని లేదా ఇతర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కొందరు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే అధిక ఫీజులతో సతమతమవుతున్న మధ్యతరగతి, పేద కుటుంబాలపై ఈ అదనపు బుక్ ఖర్చు మరింత భారంగా మారిందని వారు చెబుతున్నారు. ఒకే సిలబస్ ఉన్నప్పటికీ ఖరీదైన ప్రైవేట్ బుక్స్ కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయడం సరైంది కాదని పేరెంట్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని, అవసరం లేని బుక్స్‌ను బలవంతంగా విక్రయించే విధానాలకు అడ్డుకట్ట వేయాలని విద్యార్థి సంఘాలు, సామాజిక సంస్థలు మరియు పలువురు తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.“విద్య వ్యాపారం కాకూడదు.. విద్యార్థుల భవిష్యత్తు పేరుతో తల్లిదండ్రులపై అదనపు భారం మోపకూడదు” అంటూ సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. గమనిక: పై కథనంలో పేర్కొన్న అంశాలు తల్లిదండ్రులు మరియు ఇతరుల నుంచి వినిపిస్తున్న ఆరోపణల ఆధారంగా రూపొందించబడ్డాయి. సంబంధిత విద్యాసంస్థల స్పందన లేదా అధికారిక విచారణ అనంతరం పూర్తి వాస్తవాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది.

# నూతన ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు అవులమంద శివశంకర్ ఉప సర్పంచల సంగం కార్యవర్గానికి ఘన సన్మానం

**మాజీ ఎంపీపీ మంచనపల్లి శివశంకర్ గౌడ్**





**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 14** నూతనంగా ఎన్నికైన నందిగామ మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు అవులమంద శివశంకర్ ఉప సర్పంచ్ల సంఘం కార్యవర్గ సభ్యులకు ఆదివారం చేగూర్ గ్రామంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందిగామ, కొత్తూరు మండలాల మాజీ ఎంపీపీ మంచనపల్లి శివశంకర్ గౌడ్, చేగుర్ గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, బుగ్గోనీగూడ గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య, ముఖ్య అతిథిగా హాజరై కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శకమైన పాలన అందించి మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. నూతన ఉప సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు అవులమంద శివశంకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఉప సర్పంచులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతంతో పాటు గ్రామాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. పెద్దల సూచనలు, సలహాలను పాటిస్తూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్, వెంకమ్మగూడ మాజీ సర్పంచ్ బియ్యనీ రజినీత వీరేందర్ గౌడ్, బండోనీగూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య, చేగురు మాజీ గీతా కార్మికుల సంఘం అధ్యక్షుడు ఎం రాజు గౌడ్, చేగుర్ రేషన్ డీలర్ యం శ్రీనివాస్ గౌడ్, బండోనీ గూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాలగూడం రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు అన్నారం నరసింహ గౌడ్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు యాదయ్య, పలువురు సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలిపారు.



## అమీన్పూర్‌లో డంపింగ్ యార్డ్ దుర్వాసన బీభత్సం

**వర్షం పడితే చాలు... దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు**

**శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమైన అధికారులు. ప్రజల ఆగ్రహం**

**అమీన్పూర్, జూన్ 14: తెలుగు జ్యోతి** అమీన్పూర్ సిఎంసీ పరిధిలోని ఆనంద్‌నగర్ ప్రభుత్వ డబుల్ బెడ్‌రూమ్ గృహాల సమీపంలో, మోడీ బిల్డర్ వెనుక భాగంలో ఉన్న డంపింగ్ యార్డ్ స్థానికులకు శాపంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అమీన్పూర్ టు నవ్య రోడ్డులో ప్రయాణించే వాహనదారులు, పాదచారులు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం, స్వల్పంగా వర్షం కురిసినా డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన చెత్త, మురుగు నీరు కలసి భరించలేని దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ఆ ప్రాంతంలో ప్రయాణించడం కష్టంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటోందని అంటున్నారు. ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, తాత్కాలిక చర్యలకే పరిమితమవుతున్నారని ఆరోపిస్తున్నారు. అధికారులు వచ్చి పరిశీలించి, కొంత చెత్త తొలగించి వెళ్లిపోతున్నారే గానీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమవుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. డంపింగ్ యార్డ్ కారణంగా పరిసర ప్రాంతాల్లో దోమలు, ఈగలు పెరిగి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ, "ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. రాజకీయ నాయకులకు చెప్పినా స్పందన కనిపించడం లేదు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు డంపింగ్ యార్డ్‌ను వెంటనే తరలించాలి లేదా శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలి" అని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఈ డంపింగ్ యార్డ్ సమస్యపై ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. లేదంటే ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు హెచ్చరిస్తున్నారు. డంపింగ్ యార్డ్ దుర్వాసనకు బాధ్యులు ఎవరు ఫిర్యాదులు చేసినా ఎందుకు స్పందించడం లేదుప్రజల ఆరోగ్యం కంటే అధికారుల నిర్లక్ష్యమే ముఖ్యమా శాశ్వత పరిష్కారం ఎప్పుడు "ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న డంపింగ్ యార్డ్‌కు వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలి" అని అమీన్పూర్ ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు

## ప్రజా సేవలో ముందుండే శ్రీమతి కాట సునీత గారికి ఘనంగా జన్మదిన వేడుకలు



**పటాన్చెరు , జూన్ 14: తెలుగు జ్యోతి** ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు శ్రీమతి కాట సునీత గారి జన్మదిన వేడుకలు అమీన్‌పూర్ ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతూ నిరంతరం సేవలందిస్తున్న నాయకురాలిగా కాట సునీత గారు ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. తాగునీరు, రోడ్లు, మురుగు నీటి సమస్యలు, ప్రజా సంక్షేమ అంశాలపై ఆమె ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాట సునీత గారు మాట్లాడుతూ, ప్రజల ప్రేమాభిమానాలే తనకు అతిపెద్ద బహుమతి అని అన్నారు. ప్రజల ఆశీర్వాదాలతో మరింత బాధ్యతతో సేవలందిస్తానని తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. జన్మదిన వేడుకల సందర్భంగా పలువురు నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, అభిమానులు సునీత గారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. "ప్రజల కోసం పనిచేసే నాయకురాలిగా శ్రీమతి కాట సునీత గారు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని స్థానికులు ఆకాంక్షించారు."

## అనారోగ్య బాధితుడికి రూ, 2. లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.



**తెలుగు జ్యోతి న్యూస్ 14 జూన్ సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం తొగరుపల్లి గ్రామానికి చెందిన, ప్రశాంత్ కుమార్ అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నేమ్స్) లో చికిత్స పొందుతున్నారు. చికిత్స కోసం భారీ ఖర్చులు కావడంతో కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన శాసనసభ్యులు చింతా ప్రభాకర్, 2 రూ, లక్షల ఎల్ఓసి లెటర్ (ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించారు. సదాశివపేట లోని తన నివాసంలో బాయత కుటుంబ సభ్యులకు ఎల్ఓసి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఆపద సమయంలో అండగా నిలిచి సహాయం అందించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విట్టల్, పి గోవర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి, పెద్ద గొల్ల ఆంజనేయులు సదాశిపేట మండల పార్టీ అధ్యక్షులు. బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి, జి సంతోష్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు, బి ఆర్ ఎస్ నాయకులు సర్పంచ్ రామా గౌడ్, మహేందర్ రెడ్డి, రచిత్ ,గంగయ్య ,అమీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన చరిత్రకు సాక్షిగా షాబాద్... 50 ఏళ్ల బ్యాచ్‌లు ఒకే వేదికపై





**జెడ్పీహెచ్ఎస్ షాబాద్‌లో 3 వేల మందికి పైగా పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం**

**తెలుగుజ్యోతి,షాబాద్ జూన్ 14:** షాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించదగిన అరుదైన ఘట్టం శనివారం ఆవిష్కృతమైంది. "మన బడి -- మన జ్ఞాపకాలు" పేరుతో నిర్వహించిన సమస్త పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం అక్షరాలా వేలాది హృదయాలను ఒకే తాటిపైకి తీసుకొచ్చింది. ఐదు దశాబ్దాలుగా ఈ పాఠశాలలో విద్యనభ్యసించిన 50 బ్యాచ్‌లకు చెందిన 3 వేల మందికి పైగా పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం కేవలం ఒక కార్యక్రమం కాదు... అది భావోద్వేగాల మహాసంగమం. చిన్ననాటి అడుగులు పడిన నేలపై మళ్లీ నడవడం, ఒకప్పుడు కూర్చున్న బెంచీలను తాకడం, చదివిన తరగతి గదులను చూడడం, ఆడిన మైదానంలో నిలబడడం ప్రతి ఒక్కరిలోనూ అపారమైన ఆనందాన్ని నింపింది. జీవిత పోరాటంలో ఎక్కడికెళ్లినా, ఎంత ఎత్తుకు ఎదిగినా, తమ జీవితాలకు పునాది వేసిన బడిని ఎవరూ మరచిపోలేరనే విషయాన్ని ఈ మహా సమ్మేళనం మరోసారి చాటి చెప్పింది. ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్న సహపాఠులు ఒకరినొకరు చూసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. ఒకప్పుడు కలిసి చదివిన మిత్రులు నేడు తెల్లజుట్టుతో కనిపించగా, వారి కళ్లలో మాత్రం అదే బాల్య స్నేహం మెరిసింది. కొందరు తమ స్నేహితులను గుర్తు పట్టడానికి క్షణాలు పట్టగా, గుర్తుపట్టిన వెంటనే కౌగిలించుకుని ఆనందబాష్పాలు పెట్టారు. పాత జ్ఞాపకాలు, తరగతి గదుల్లో జరిగిన అల్లరులు, గురువుల మందలింపులు, ఆటపాటలు, పాఠశాల ఉత్సవాలు అన్నీ మళ్లీ కళ్లముందు కదలాడాయి. ఈ మహా సమ్మేళనానికి ప్రధాన స్ఫూర్తి 1992-93 బ్యాచ్‌కు చెందిన రాష్ట్ర హాకీ చైర్మన్ కొండ విజయకుమార్. పాఠశాలపై ఉన్న అపారమైన ప్రేమ, గురువుల పట్ల గౌరవం, సహచరుల పట్ల అనుబంధం ఆయనను ఈ మహత్తర ఆలోచన వైపు నడిపించాయి. "మనమందరం మళ్లీ ఒకసారి మన బడిలో కలుద్దాం" అనే చిన్న ఆలోచన వేలాది మంది పూర్వ విద్యార్థులను ఏకం చేసిన మహోద్యమంగా మారింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో 1992-93 బ్యాచ్ సభ్యులు, బొబ్బిలి ప్రవీణ్‌తో పాటు అనేక మంది పూర్వ విద్యార్థులు నెలల తరబడి అహర్నిశలు శ్రమించారు. దేశ విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులను గుర్తించడం నుంచి వారిని వ్యక్తిగతంగా ఆహ్వానించడం వరకు ప్రతి అంశాన్ని ఎంతో నిబద్ధతతో నిర్వహించారు. సామాజిక మాధ్యమాలు, వాట్సాప్ గ్రూపులు, ఫోన్ కాల్స్, వ్యక్తిగత పరిచయాల ద్వారా వేలాది మందిని సంప్రదించి ఈ మహా కలయికకు కారణమయ్యారు. ఉదయం నుంచే పాఠశాల ఆవరణ పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ప్రతి బ్యాచ్‌కు ప్రత్యేక గుర్తింపులు, ఐడీ కార్డులు, తలపాగాలు అందజేశారు. పాఠశాల గేటు నుంచి ప్రధాన వేదిక వరకు పూర్వ విద్యార్థుల సందడి నెలకొంది. ఒకవైపు పాత స్నేహితుల కలయిక, మరోవైపు గురువులతో మమేకం, ఇంకోవైపు ఫోటోలు, సెల్ఫీలు, జ్ఞాపకాల పంచుకోలు--- ఎటు చూసినా ఆనందోత్సాహాలే కనిపించాయి. ఈ కార్యక్రమంలో అత్యంత భావోద్వేగభరిత ఘట్టం గురువుల సన్మానం. జీవితాలను తీర్చిదిద్దిన గురువులను ఘనంగా సత్కరించడం ద్వారా పూర్వ విద్యార్థులు తమ కృతజ్ఞతాభావాన్ని చాటుకున్నారు. రంగాచారి సార్, వీరస్వామి సార్, కుమారస్వామి సార్, ఏవూరి లింగప్ప, యాదగిరి చారి, ఇందుమతి టీచర్, శ్రీనివాసరావు, రాఘవేంద్రరావు, శ్రీదేవి, సుదర్శన్, రామ్‌రెడ్డి, జగదీశ్వర్ లింగం, సుశీల తదితర ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేశారు. తమ ఎదుట కూర్చొని చదివిన విద్యార్థులు నేడు డాక్టర్లు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు, శాస్త్రవేత్తలు, వ్యాపారవేత్తలు, సామాజిక సేవకులుగా ఎదగడం చూసి గురువులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు కూడా తమ విజయాల వెనుక గురువుల కృషి, పాఠశాల క్రమశిక్షణ, విలువల బోధనే ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అందించిన సేవలను ప్రత్యేకంగా గుర్తుచేశారు. 1992-93 బ్యాచ్ ఆధ్వర్యంలో పాఠశాలకు వేదిక నిర్మాణం, మరుగుదొడ్ల ఏర్పాటు, తాగునీటి ప్లాంట్ ఏర్పాటు, పచ్చదనం పెంపు, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అనేక కార్యక్రమాలు చేపట్టడం పాఠశాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడిందని ఉపాధ్యాయులు ప్రశంసించారు. "మన బడిలో -- మన బాధ్యతలు" అనే నినాదం కేవలం మాటల్లోనే కాకుండా చేతల్లోనూ కనిపించింది. పూర్వ విద్యార్థులు భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి అండగా నిలవాలని, ప్రస్తుత విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ముందుకు రావాలని సంకల్పించారు. ప్రతి బ్యాచ్ తమవంతు బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు.ల కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాటలు, నృత్యాలు, హాస్య ప్రదర్శనలు, పాత జ్ఞాపకాల కథనాలు ప్రేక్షకులను అలరించాయి. వివిధ బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు వేదికపై తమ అనుభవాలను పంచుకుంటూ నవ్వులు, ఆనందాలు, భావోద్వేగాలను కలగలిపారు.షాబాద్ జడ్పీహెచ్ఎస్ కేవలం ఒక పాఠశాల మాత్రమే కాదు... వేలాది కుటుంబాల ఆశయాలకు పునాది వేసిన విద్యాలయం. అనేక మంది జీవితాలను తీర్చిదిద్దిన జ్ఞాన మందిరం. ఐదు దశాబ్దాల కాలంలో వేలాది మంది విద్యార్థులను సమాజానికి అందించిన ఈ పాఠశాలపై ఉన్న ప్రేమ, గౌరవం, అనుబంధం ఈ మహా సమ్మేళనం ద్వారా మరోసారి ప్రపంచానికి చాటబడింది. అర్థ శతాబ్దపు జ్ఞాపకాలను ఒకే వేదికపై నిలబెట్టి, గురుశిష్య బంధాన్ని మరింత బలపరుస్తూ, పాఠశాల అభివృద్ధికి కొత్త దిశను చూపించిన ఈ మహా సమ్మేళనం షాబాద్ చరిత్రలో చిరస్మరణీయ అధ్యాయంగా నిలిచిపోనుంది.

## జనార్ధన్ హిల్స్ పార్క్‌లో విస్తృతంగా మొక్కల నాటకం







**హరితాభివృద్ధికి కట్టుబడి ఉంటాం**

**పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**తెలుగుజ్యోతి కొండాపూర్ :14 జూన్ :** కొండాపూర్ డివిజన్ పరిధిలోని జనార్ధన్ హిల్స్ కాలనీ పార్క్‌లో నిర్వహించిన మొక్కల నాటకం కార్యక్రమం ఘనంగా జరిగింది. తాజా మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్, సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి తో కలిసి పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. కార్యక్రమంలో భాగంగా పార్క్ పరిసరాల్లో వివిధ రకాల మొక్కలను నాటి, వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. కాలనీ వాసులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ జనార్ధన్ హిల్స్ కాలనీ పార్క్‌ను సుందర వనంగా అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని చెప్పారు. నగరాల్లో పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొ న్నారు. పార్క్‌లు ప్రజలకు విశ్రాంతి, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షిం చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గాంధీ స్పష్టం చేశారు. ఖాళీ ప్రదేశాలు, రహదారుల పక్కన మరింతగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. భవిష్యత్ తరాలకు శుభ్రమైన పర్యావరణాన్ని అందించాలంటే ఇప్పుడే చర్యలు ప్రారంభించాలని సూచించారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని, ప్రజల సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, యశ్వంత్, అబ్దుల్ కరీం, రాహుల్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# ‘కోయిలసాగర్‌కు కొత్తందాలు’

## పర్యాటక అభివృద్ధి కోసం రూ.9.50 కోట్లు మంజూరు



వర్షాకాలం వచ్చిందంటే చాలు కోయిలసాగర్ అందాలు వీక్షించేందుకు పర్యాటకులు ఎక్కడెక్కడి నుంచో తరలి వస్తుంటారు. జలాశయాలు, ఎత్తైన కొండల మధ్యలో దీవులు, పచ్చని పంట పొలాలతో, రిజర్వాయర్ గేట్ల నుంచి జాలువారే జలసవ్వడులు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంతో లైఫ్?లో ఒక్కసారైనా చర్శిడాలని అనిపించక మానదు. అంతటి అద్భుత అందాలకు ప్రస్తుతం అదనపు హంగులు జోడించనున్నారు. పాలమూరు జిల్లాలోనే ఉత్తమ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అడుగులు పడుతున్నాయి.

గత కొన్నేళ్లుగా ఎలాంటి వసతులు లేవు : కోయిలసాగర్?కు ప్రతి సంవత్సరం సందర్శకులు ఎంతో మంది వస్తూనే ఉంటారు. అలాంటిది అక్కడ సరైన సౌకర్యాలు, వసతుల్లేక, అవస్థలు పడాల్సి వస్తోంది. కొన్నేళ్లుగా పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీలు వస్తూనే ఉన్నాయి. ఇప్పటి వరకు రూ.3.50 కోట్లు కేటాయించారు. ఆ నిధులు సరిపోవని, మరిన్ని నిధులు కేటాయించాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్?రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. దీంతో ఇటీవల రూ.9.50 కోట్లు మంజూరయ్యాయి. ఫలితంగా త్వరలో పనులు పట్టాలెక్కనున్నాయి.

### లక్నవరానికి ఏమాత్రం తీసిపోదు

ములుగు జిల్లాలోని లక్నవరం జలాశయ అందాలకు కోయిలసాగర్ ఏమాత్రం తీసిపోదు. ఈ రెండింటికి ఎన్నో పోలికలున్నాయి. కొండల మధ్య జలాశయం, పచ్చని అడవులు, మధ్యలో ద్వీపాలతో మతిపోయేలా ఉంటుంది. దీనిలాగే ఇక్కడ కూడా సుదూరాన కొండలున్నాయి. లక్నవరం సరస్సు మధ్యన దీవుల్లో హరిత కాటేజీలున్నాయి. మరిన్ని నిధులు కేటాయించి దీవుల్లో కాటేజీలు నిర్మించవచ్చు.

### పర్యాటకుల ఆకర్షణగా మార్చవచ్చు

వేలాడే ఊయల వంతెనలు, బోటింగ్, సేద తీరడానికి గుడారాలు, నైట్ క్యాంపెనింగ్, సైక్లింగ్, బర్డ్ వాచింగ్, అడవుల్లో ట్రెక్కింగ్, సఫారీ రైడింగ్ వంటి ఎన్నో విశేషాలతో పర్యాటకులను ఆకర్షిస్తోంది. అలాగే ఇక్కడ కూడా అలాంటిదే ఏర్పాటు చేయవచ్చు. లక్నవరంలో ప్రీవెడ్డింగ్ షూటింగ్ లకు ఎంతో అనువైన ప్రదేశం. అందుకనే తరచుగా ఫొటోషూట్లు జరుగుతుంటాయి. ప్రతిరోజు వేలాది మంది వస్తుండడంతో ఆదాయం సమకూరుతోంది.

### ఈ పనులు చేపట్టనున్నారు

వాష్‌రూమ్స్, తాగునీరు, సెక్యూరిటీ క్యాబిన్, పార్కింగ్ ప్లేస్ మొదలైనవి సమకూరనున్నాయి. తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ (టీజీటీడీసీ) ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టనున్నారు. టెండర్ల ప్రక్రియ త్వరలోనే పూర్తి చేయడానికి కసరత్తు చేస్తున్నారు. స్థలాలు అప్పగించినట్లయితే నెల రోజుల్లోనే పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

### మరి ఏమేం చేస్తారంటే

కోయిలసాగర్‌కు కొత్త హంగులు రానున్నాయి. చేపపిల్లల ఉత్పత్తి కేంద్రానికి కుడివైపున పాత కార్యాలయం భవనాలు ఉన్న ప్రాంతంలో రెస్టారెంటు, సమీపంలోనే 10 క్యాటేజీలను నిర్మించనున్నారు. ఇందులో కొన్ని ఎగ్జిక్యూటివ్ కాటేజీలు, మరికొన్ని వెదురుబొంగులతో డీలక్స్ కాటేజీలు నిర్మిస్తారు. చేపపిల్లల ఉత్పత్తి కేంద్రానికి ఎడమ వైపు పిల్లల పార్కు, ఫుడ్‌కోర్టు, ఫ్లవర్ పార్కులు, అడ్వెంచర్స్ స్పోర్ట్స్ ఏరియా, విశ్రాంతి ప్రాంతం, నడకదారులు, బోటింగ్ మొదలైన అదనపు హంగులు రాబోతున్నాయి.

### కోయిలసాగర్‌కు ఇలా వెళ్లాలి

కోయిలసాగర్ డ్యామ్ మహబూబ్‌నగర్ జిల్లాలోని దేవరకద్ర మండలంలో ఉంది. ఇది హైదరాబాద్ నుంచి ఇది సుమారు 140 నుంచి 160 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. సొంత వాహనాల్లో లేదా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ద్వారా ఇక్కడికి సులభంగా చేరుకోవచ్చు. హైదరాబాద్? నుంచి శంషాబాద్ టూ నేషనల్ హైవే 44 మీదుగా జడ్చర్ల, మహబూబ్?నగర్, దేవరకద్ర మీదుగా కోయిలసాగర్?కు సులభంగా వెళ్లవచ్చు.

### బస్సు ద్వారా ఇలా వెళ్లాలి

హైదరాబాద్ ఎంజీబీఎస్?లో మహబూబ్‌నగర్ వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కాలి. మహబూబ్‌నగర్ బస్టాండ్ చేరుకున్న తర్వాత, అక్కడ నుంచి దేవరకద్ర లేదా నేరుగా కోయిలసాగర్ వైపు వెళ్లే లోకల్ బస్సులు లేదా డీలక్స్ బస్సులు దొరుకుతాయి. బస్సులు అందుబాటులో లేకపోతే మహబూబ్‌నగర్ లేదా దేవరకద్ర నుంచి ప్రైవేట్ ఆటోలు, టాక్సీలు మాట్లాడుకుని డ్యామ్ వద్దకు చేరుకోవచ్చు.

# ఇన్ యాక్టివ్‌గా మారిన బండి



**కరీంనగర్ :** కొడుకు మీద ఫోక్సో కేసు నమోదైన తర్వాత కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రాజకీయంగా అంత యాక్టివ్ గా లేరు. పైగా ఆయన తీవ్ర నిరాశలో కనిపిస్తున్నారు. ఒకప్పటి మాదిరిగా ప్రత్యర్థుల మీద ఆయన ఆగ్రహం గా ఉండడం లేదు. తీవ్రస్థాయిలో మాట్లాడటం లేదు. కార్యకర్తలను కలుస్తున్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నారు. ఆ తర్వాత ఢిల్లీ లేదా హైదరాబాద్ వెళ్ళిపోతున్నారు. అత్యంత సన్నిహితులకు మాత్రమే ఆయన దగ్గరగా ఉంటున్నారు.కొద్దిరోజుల క్రితం బండి సంజయ్ ఆ మాత్రం కూడా అందుబాటులో లేకుండా పోయారు. సన్నిహితులకు కూడా ఆయన సమాచారం తెలియదు. ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తోంది. ఈ నేపథ్యంలో బండి సంజయ్ కి ఏమైంది.. ఆయన ఏమైపోయారు.. ఉన్నట్టుండి అజ్ఞాతంలోకి ఎందుకు వెళ్లిపోయారు అనే చర్చ నడిచింది. ఇక నమస్తే తెలంగాణ అయితే బండి సంజయ్ మీద టన్నులకొద్దీ బురద కథనాలు రాయడం మొదలుపెట్టింది. అయితే బండి సంజయ్ ఎట్టకేలకు బయటికి వచ్చారు. తాను ఎందుకు అజ్ఞాతంలోకి వెళ్లిపోయానో వివరించారు.బండి సంజయ్ అజ్ఞాతంలోకి వెళ్లలేదు. ఎవరికీ కనిపించకుండా పోలేదు. ఆయన అనారోగ్యానికి గురయ్యారు. కల్తీ పాలు తాగడం వల్ల ఆయన ఆరోగ్యం పాడైంది. దీంతో ఆయన చికిత్స తీసుకోవాల్సి వచ్చింది. గర్జన 20 సంవత్సరాలుగా బండి సంజయ్ కానీ దగ్గు లేదా జ్వరంతో కూడా బాధపడలేదు. హైదరాబాద్ నగరంలో కల్తీ పాలు తాగడం వల్ల ఐదు రోజులు ఆయన మంచానికే పరిమితమయ్యారు. ఇదే విషయాన్ని ఆయన కరీంనగర్ జిల్లా జమ్మికుంట లోని కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ రైతు సమ్మేళనంలో వెల్లడించారు.రైతులు రసాయన ఎరువులకు దూరంగా ఉండాలని.. ప్రకృతి సిద్ధ మీద దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. సేంద్రీయ సాగుతో రైతుల కోటీశ్వరులు కావచ్చని సూచించారు. దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులను ప్రకృతిసిద్ధమైన ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. మరోవైపు జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్ర నిర్వాహకులు 10,000 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేయడాన్ని బండి సంజయ్ అభినందించారు.ఇటీవల కాలంలో హైదరాబాద్ నగరంలో కల్తీ ఆహార పదార్థాల వినియోగం పెరిగిపోయింది. ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్వహిస్తున్న దాడులలో ఈ విషయాలు వెలుగుచూస్తున్నాయి. చివరికి కేంద్రమంత్రి కూడా కల్తీ పాల వల్ల అనారోగ్యానికి గురి కావడం ఆందోళన కలిగిస్తోంది.

# హైదరాబాద్‌లో మరో కొత్త ఫ్లైఓవర్



రాష్ట్రంలోని కీలక కారిడార్ల అభివృద్ధిలో భాగంగా హెచ్ఎండీఏ (హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ) మరో ఫ్లైఓవర్‌కు ప్రణాళికలను సిద్ధం చేసింది. ప్రధాన నగరం నుంచి రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్?పోర్ట్?కు సాఫీగా ప్రయాణం సాగేవిధంగా బంజారాహిల్స్ రోడ్డు నంబర్-1 జీవీకే వన్? మాల్ నుంచి మాసబ్?ట్యాక్ మీదుగా పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేకు అనుసంధానించేలా సుమారుగా 4 కిలోమీటర్ల మేర ఫ్లైఓవర్ రానుంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే క్షేత్రస్థాయి సర్వే కూడా ప్రారంభించింది. రానున్న రెండేళ్లలో అందుబాటులోకి తెచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు.

### తీరనున్న ట్రాఫిక్ కష్టాలు

ప్రస్తుతం నగరం నుంచి ఎయిర్‌పోర్ట్‌కు వేగంగా చేరుకునేలా పీవీఎన్‌ఆర్ ఫ్లైఓవర్ ఉంది. అయితే ప్రధాన నగరం నుంచి పీవీఎన్‌ఆర్ ఫ్లైఓవర్ వరకు చేరుకునేందుకు రద్దీ వేళల్లో ప్రయాణికులకు చుక్కలు కన్పిస్తున్నాయి. ముఖ్యంగా బంజారాహిల్స్ రోడ్డు నంబరు-1 నుంచి జీవీకే, తాజ్‌కృష్ణ, కేర్ హాస్పిటల్, మాసబ్‌ట్యాంకు దాటి ముందుకు చేరుకోవాలంటే కొన్నిసార్లు గంటల సమయం పడుతోంది. ఈ నేపథ్యంలో ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చినట్లయితే వాహనదారులకు ట్రాఫిక్ తిప్పలు తప్పుతాయి.

### నిర్మాణం ఇలా :

బంజారాహిల్స్‌లోని జీవీకే మాల్ వద్ద ఫ్లైఓవర్? మొదలై మాసబ్ ట్యాంకు సర్కిల్ మీదుగా ప్రస్తుతం ఉన్న పైవంతెన పక్క నుంచి వెళుతూ సరిగ్గా పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే దగ్గర కిందకు దిగుతుంది. దీంతో బేగంపేట నుంచి వచ్చే వాళ్లు పంజాగుట్ట ఫ్లైఓవర్ ద్వారా జీవీకే ఫ్లైఓవర్ ఎక్కి నేరుగా ఆరాంఘర్ జంక్షన్ నుంచి మెయిడ్? రోడ్?కు చేరుకోవచ్చు. ఎక్కడా ఆగాల్సిన అవసరం ఉండదు. దీనివల్ల వాహనదారులకు ఎంతో సమయం కలిసి వస్తుంది.

ఈ ఫ్లైఓవర్‌లో భాగంగా బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-12 ప్రాంతంలో ఒక డౌన్ ర్యాంపును నిర్మాణం చేపట్టనున్నారు. విమానాశ్రయం నుంచి రోడ్డు నంబరు 10, 12కు వెళ్లే ప్రయాణికులు ఇక్కడ దిగేందుకు ఉపయోగపడుతుంది.

ఇక ఖైరతాబాద్, సోమాజిగూడ ప్రాంతాల నుంచి చింతల్‌బస్తీ మీదుగా రోడ్డునంబర్-12 వైపు వాహనాలు సాఫీగా వెళ్లేలా చింతల్‌బస్తీ జంక్షన్ వద్ద ప్రధాన పైవంతెన కింద నుంచి మరో చిన్న పైవంతెన నిర్మించాలనేది ప్రభుత్వ యోచన.

ఇక లక్డీకపూల్, మాసబ్‌ట్యాంక్ జంక్షన్ నుంచి వచ్చే వాహనాలు కొత్తగా నిర్మించే ఫ్లైఓవర్ పైకి సాఫీగా వెళ్లేవిధంగా ఎన్ఎండీసీ ముందు ఒక అప్ ర్యాంపు రానుంది. “డీపీఆర్ (సమగ్ర ప్రాజెక్టు నివేదిక) రూపకల్పన తర్వాత ఎన్ని నిధులు ఖర్చవుతాయి, భూసేకరణ తదితర కీలక విషయాలపై స్పష్టత వస్తుంది. ప్రభుత్వం కూడా ఈ ఫ్లైఓవర్? నిర్మాణానికి కృత నిశ్చయంతో ఉంది. ఈ ప్రాంతంలో ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పనున్నాయి. ఈ ఫ్లైఓవర్ నిర్మాణంతో ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే ప్రయాణికులకు ఎంతో వెసులుబాటు లభిస్తుంది”

### బేగంపేట ఫ్లైఓవర్‌కు మంచిరోజులు

బేగంపేట ఫ్లైఓవర్‌కు మంచి రోజులు రాబోతున్నాయి. వాహనదారులు బయటికి వెళ్లే సమయంలో ట్రాఫిక్? అధికంగా ఉండడం అలాగే అక్కడి రోడ్లు బాగోలేకపోవడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అక్కడ జరిగే ప్రమాదాలను తగ్గించేందుకు రూ.14.6 కోట్లతో మరమ్మతులు చేపట్టాలని బల్దియా నిర్ణయించింది. బేగంపేట ఫ్లైఓవర్ నిర్మించేందుకు పనులు మొదలు పెట్టాలని, దీంతో ప్రాజెక్టుల విభాగం టెండరు నోటిఫికేషన్ విడుదల చేశారు. కంటోన్మెంట్‌లోని ఆర్.కె.పురం ఆర్వోబీ (రోడ్ అండర్ బ్రిడ్జ్) మరమ్మతులకూ టెండరు నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ పైవంతెన పనులను ఏడాదిన్నరలోగా పూర్తి చేయాలని యోచిస్తోంది. పనుల సమయంలో వంతెనపై వాహనాల రాకపోకలను నిలిపివేసి ట్రాఫిక్?కు ఎలాంటి ఇబ్బందులు రాకుండా దారి మళ్లింపు చేపట్టాల్సి ఉంది.

## నేను చెప్పినా.. నిర్లక్ష్యమేనా?

-మొదటిపేజీ తరువాయి

తీసుకోవాలి. అలసత్వంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తప్పవు. వాతావరణ శాఖ సూచనల మేరకు వర్షాలపై ముందస్తు చర్యలు తీసుకోవాలి. వర్షం సమయంలో పురపాలక, హైడ్రా, ట్రాఫిక్, జలమండలి సిబ్బందితో పాటు పోలీసులూ క్షేత్రస్థాయిలో ఉండాల్సిందే. పోలీసు కమిషనర్ నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు రోడ్లపైకి రావాల్సిందే. అవసరమైతే నేను కూడా రోడ్డుపైకి వస్తా.

### ట్రాఫిక్ జామ్ అయితే కఠిన చర్యలు

వర్షం కారణంగా ట్రాఫిక్ జామ్ అయితే ఇకపై కఠిన చర్యలు తప్పవు. ట్రాఫిక్ విభాగంలోని ఖాళీలను డీజీపీ తక్షణమే భర్తీ చేయాలి. మానవ తప్పిదాల వల్ల సమస్యలు తలెత్తితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించను. వర్షాల సమయంలో ఏర్పడే వాటర్ లాగింగ్ పాయింట్లు, బ్లాక్ స్పాట్లు, ట్రాఫిక్ జామ్ అయ్యే ప్రాంతాల డేటా ఆధారంగా అధికారులు సన్నద్ధం కావాలి. విద్యుత్ పునరుద్ధరణ వెంటనే జరగాలి. అవసరమైన చోట్ల మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలి. వర్షం సమయంలో విద్యుత్ శాఖ సిబ్బంది అంతా క్షేత్రస్థాయిలో పనిచేసేలా చూడాలి.

### ఇంజనీర్లు ప్రాజెక్టుల వద్దే ఉండాలి

వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు రాష్ట్రంలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల వద్ద పటిష్ట చర్యలు తీసుకోవాలి. మాన్యువల్ ప్రకారం ప్రాజెక్టుల నిర్వహణ ఉండాలి. వర్షాకాలంలో ప్రాజెక్టుల వద్ద సంబంధిత ఇంజినీర్లు తప్పనిసరిగా స్థానికంగా ఉండాలి. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ప్రాజెక్టులను వదిలి వెళ్లే ఇంజినీర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రాజెక్టుల గేట్ల మరమ్మతులు, నిర్వహణకు అవసరమైన నిధులను ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా వెంటనే మంజూరు చేయాలి..’ అని సీఎం ఆదేశించారు.

### విత్తనాలు, యూరియాపై దృష్టి పెట్టండి

‘వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలలి. ముఖ్యంగా విత్తనాలు, యూరియా పంపిణీపై దృష్టి సారించాలి. రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీ చేయాలి. యూరియా నిల్వ, పంపణి కోసం స్థానిక వ్యవసాయ అధికారిని బాధ్యుడిగా నియమించడంతో పాటు రెవెన్యూ సిబ్బందిని కూడా భాగస్వామ్యం చేయాలి. సన్న వడ్ల కోసం వ్యవసాయ శాఖ ప్రకటించిన 8 రకాల విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి.

### తాగునీరు కలుషితం కావొద్దు..

వర్షాల కారణంగా తాగునీరు కలుషితం కాకుండా చూడాలి. గతంలో తాగునీటి కాలుష్యంతో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలి. జలమండలి అధికారులు ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు నిర్వహించాలి. నీటి కాలుష్యం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్య శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలి. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మందులను సిద్ధం చేసుకోవాలి. వర్షాలతో నీటి నిల్వలు ఏర్పడి అపరిశుభ్ర వాతావరణం ఏర్పడే అవకాశం ఉన్నందున పారిశుధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి..’ అని ముఖ్యమంత్రి ఆదేశించారు. పురపాలక, జలమండలి, వైద్య ఆరోగ్య శాఖలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్‌ను ఆదేశించారు. పోలీసు, ట్రాఫిక్, ఫైర్, హైడ్రా, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు. సమీక్షలో డీజీపీ, సీఎస్‌లతో పాటు రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం బ్రేక్‌ఫాస్ట్



-మొదటిపేజీ తరువాయి

కోలాహలంగా మారనున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ మేనేజ్‌మెంట్లు ఇప్పటికే తరగతి గదులను శుభ్రం చేయించి, కొత్త విద్యా సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు సర్వం సిద్ధం చేశాయి. ఈ ఏడాది రాష్ట్రంలో దాదాపు 26,000 కు పైగా ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు, అలాగే వేలాది ప్రైవేట్ విద్యాసంస్థలు సోమవారం నుంచి ఒకేసారి తెరుచుకోనున్నాయి. ఈ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు సుమారు 1.10 లక్షల మందికి పైగా ఉపాధ్యాయులు, విద్యా సిబ్బంది తమ విధులకు హాజరు కానున్నారు. జూన్ 12న తెరుచుకోవాల్సిన స్కూళ్లను జూన్ 15కి వాయిదా వేసిన అధికారులు.. ఆ మూడు రోజుల పనిదినాల నష్టాన్ని భర్తీ చేసేందుకు జూలై 11 రెండో శనివారం పాఠశాలలు యథావిధిగా నడపాలని నిర్ణయించారు.

పాఠశాల విద్యాశాఖ రూపొందించిన నూతన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈ ఏడాది మొత్తం 227 పనిదినాలు ఉంటాయి. జూలై 31 లోపు ఫార్మేటివ్ అసెస్‌మెంట్ , సెప్టెంబర్ 21 నాటికి , అక్టోబర్ 1 నుంచి 9 వరకు సమ్మేటివ్ అసెస్‌మెంట్ (ఎూా-1) పరీక్షలు జరుగుతాయి.

అక్టోబర్ 10 నుండి 22 వరకు దసరా సెలవులు, డిసెంబర్ 23 నుండి 27 వరకు క్రిస్మస్ (మిషనరీ స్కూళ్లకు) సెలవులు, 2027 జనవరి 13 నుండి 17 వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయి. ఈ విద్యా సంవత్సరం 2027 ఏప్రిల్ 23తో ముగుస్తుంది. మరుసటి రోజు నుంచే మళ్లీ వేసవి సెలవులు ఇస్తారు.

### రేపటి నుంచి కొత్త పథకం

ప్రభుత్వ స్కూళ్లలో చదివే పేద విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా మొదటి రోజే ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌ల పంపిణీ పూర్తి చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. దీంతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, హాజరు శాతాన్ని పెంచే లక్ష్యంతో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం, రాగిజావ పంపిణీని కూడా పకడ్బందీగా అమలు చేయనున్నారు. కొత్త క్లాసులు, సరికొత్త పాఠాలతో రేపటి నుంచి ప్రారంభం కానున్న ఈ విద్యా ప్రయాణం కోసం అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

## మీనాక్షికి సీఎం రేవంత్ వెన్నుపోటు పొడిచారు’

-మొదటిపేజీ తరువాయి

అయిపోయింది. ఇక శుభం కార్డే. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్‌లో ఒక్క అభివృద్ధి పని జరగలేదు. త్వరలోనే ఎమ్మెల్యే దానం నాగేందర్ పదవి పోతుంది. వచ్చే ఎన్నికల్లో ఖైరతాబాద్‌లో బీఆర్ఎస్‌దే విజయం. కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు” అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. “శనివారం, ఆదివారం వస్తే హైడ్రా పేరుతో వందలాది ఇళ్లు కూలగొడుతున్నారు. మొదటి ఏడాదిలో రేవంత్ రెడ్డి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానన్నాడు. రాహుల్ గాంధీ అశోక్‌నగర్ వచ్చి చాయ్ తాగుతూ ఫోజులు కొట్టి నిరుద్యోగుల ముందు చెప్పారు. రేవంత్ సర్కార్.. ఇప్పటివరకు 4 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మీనాక్షి నటరాజన్ నిజాయితీగల మనిషి.. రాహుల్ గాంధీకి నమ్మిన బంటు. రేవంత్‌రెడ్డి భూములు, కాంట్రాక్టులు అమ్ముకుంటున్నాడని మీనాక్షి నటరాజ్ రాహుల్‌కి చెప్పింది.” అంటూ కేటీఆర్ చెప్పుకొచ్చారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక


# ప్రపంచ రక్తదాతల దినోత్సవం ఘనంగా నిర్వహించిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్

ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్

పలుమార్లు రక్తదానం చేసిన రక్తదాతలకు సన్మానం.

రక్తదానం ప్రాణదానంతో సమానమని డాక్టర్ పి.వి.వి. ప్రసాద్ పిలుపు.

స్వచ్ఛంద రక్తదానంపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహణ.



**తెలుగుజ్యోతి, మియాపూర్ జూన్ 14:** శేరిలింగంపల్లి ప్రతినిధి: ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదర్శ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాలులో ఆదివారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ మాజీ డైరెక్టర్ డాక్టర్ పి.వి.వి. ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలుమార్లు రక్తదానం చేసిన రక్తదాతలను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అనంతరం డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ "రక్తదానం ప్రాణదానంతో సమానం. ఒక చుక్క రక్తం ఎన్నో ప్రాణాలను కాపాడగలదు" అని పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ ఏడాది "మానవత్వపు ఒక చుక్క రక్తదానం చేయండి -- ప్రాణాలను కాపాడండి" అనే నినాదంతో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. రక్తదానం పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రమాద బాధితులు, తలసీమియా రోగులు, గర్భిణులు, శస్త్రచికిత్సలు చేయించుకునే రోగులకు రక్తం అత్యవసరమని, దేశంలో రక్త కొరతను నివారించేందుకు ప్రతి అర్హుడూ రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపులో రక్తదానం పట్ల సమాజంలో అవగాహన కల్పించి స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహిస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీవీఎన్ రాజు, జి.వి.రావు, అమ్మయ్య చౌదరి, బాలన్న, శ్రీనివాసులు, మంగళంపల్లి మూర్తి, కుర్రా మహేష్, బోయిన మహేష్ యాదవ్, శ్రీచందన, ఉమా చంద్రశేఖర్, బాలాజీ, విష్ణుప్రసాద్, జిల్ మల్లేష్, రామారావు, బసవరాజు, చప్పిడి కృష్ణ, ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి మున్సిపాలిటీ 34 వార్డులో స్వచ్ఛభారత్ శ్రమదానం నిర్వహించారు.



**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 14 సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా ,సంగారెడ్డి పట్టణం 34వ వార్డులో ఎండి ముస్తఫా కౌన్సిలర్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో, 34వ వార్డు లో చెత్తాచెదారం తొలగించడం, మురికి పొదలు తొలగించడం, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి వ్యాధులు సోకకుండా ఉంటుందని, మురికి కాలువలు శుభ్రం చేయించడం, వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్, సామాజిక కార్యకర్తలు గోపులారం డి ప్రేమానందం, శ్రీధర్ మహేంద్ర, డి శ్రీనివాస్, మహిళా సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు. డీ ప్రేమానందం మాట్లాడుతూ మనం నివసిస్తున్న ప్రాంతాల్లో ఎలాంటి వేస్టేజ్ ని కూడా రోడ్లపై వేయకుండా మున్సిపల్ ట్రాక్టర్లు మరియు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ట్రాక్టర్ల ద్వారా తడి, పొడి చెత్తను సేకరించి డంపు యర్డుకు తరలిస్తున్నారు కాబట్టి, మనమందరం కూడా వారికి సహకరించి మున్సిపల్ కార్మికులు వచ్చినప్పుడు మీ దగ్గర ఉన్న చెత్తబుట్టలో సేకరించిన వేస్టేజ్ ని తడి మరియు పొడి చెత్తను మునిసిపల్ వాహనాల్లో వేయవలసిందిగా కోరినారు. మన పరిసర ప్రాంతాల్లో మనము పరిశుభ్రంగా ఉంచుకుంటే వర్షాకాలం సీజన్ కాబట్టి వ్యాధులకు దూరంగా ఉండడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు.

# కొండాపూర్ మండలంలో భారీ ఈదురు గాలులు, వర్షాలు కురవడంతో నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు.





**వివిధ గ్రామాల్ల అందాకారం అధికారులు ఎమ్మార్వో అశోక్, విద్యుత్ అధికారులు పర్యటించి తక్షణ మరమ్మత్తులు చేపట్టారు.**

**తెలుగు జ్యోతి న్యూస్ 13 జూన్ సంగారెడ్డి ప్రతినిధి.** కొండాపూర్ మండలం వివిధ గ్రామాల్లో భారీ వర్షం వల్ల చెట్లు విరిగి రోడ్లకు అడ్డంగా పడిపోవడం, విద్యుత్ స్తంభాలు పడిపోవడం, జరిగింది. ఇండ్లు పడిపోవడం,విషయాన్ని తెలుసుకున్న విద్యుత్ ఏ ఈ ,వారి సిబ్బంది, మరియు కొండాపూర్ మండల తహసిల్దార్ అశోక్ వివిధ శాఖల అధికారులు గ్రామాల్లో పర్యటించి విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించారు, రోడ్లకు అడ్డంగా పడువున్న చెట్లను తొలగింప చేశారు. చర్ల గోపులారంలో, తెర్పోల్, మరియు వివిధ గ్రామాల్లో భారీగా కురిసిన ఈదురు గాలులతో వర్షాలతో ఇల్లు కూలిపోవడం జరిగింది. రహదారులపై భారీ చెట్లు పడిపోవడం జరిగింది. విద్యుత్ పూర్తిగా నిలిచిపోయింది. ప్రజలు ఇబ్బందుల గురై చీకట్లో ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది, త్రాగునీటి సమస్య ఏర్పడింది. ఈదురు గాలులతో కూడిన వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల దగ్గర కానీ, విద్యుత్ స్తంభాల దగ్గర ఉండవద్దని అప్రమత్తంగా ఉండాలన్నారు. తెగిపోయిన వైర్లు విద్యుత్ మోటార్లు దగ్గర ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి అన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. నష్టానికి జరిగిన పరిస్థితిని అంచనా వేసి నష్టపరిహారం గురించి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు. బాధితులకు నష్టపరిహారం అందించడంతో పాటు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు పునరుద్ధరణకు చర్యలు చేపడతామని తహసిల్దార్ అశోక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ సర్పంచులు,ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, పంచాయతీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాబందులా పీక్కుతింటున్నారు

**సింగరేణిలో మెడికల్‌బోర్డు ఎందుకు పెట్టలే?**

**అనునాయులకు కట్టబెట్టేందుకే సైట్‌విజిట్ సర్టిఫికెట్**

**ఎక్సెస్ టెండర్లపై సీబీఐ విచారణ చేపట్టాలి**

**భట్టి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపాటు**



**మంచిర్యాల :** సింగరేణి సంస్థను కాంగ్రెస్ పెద్దలు రాబందుల్లా పీక్కుతింటున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. మంచిర్యాలలో ఆదివారం మాజీ ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డితో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ ప్రాంతాన్ని సందర్శించిన సమయంలో బీఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి హరీశ్‌రావు, టీబీజీకేఎస్‌పై ఇష్టారీతిన మాట్లాడారని, అవన్నీ అబద్ధాలేనని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలో ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై పనిచేస్తున్నాయని అనడం సిగ్గుచేటన్నారు. వాస్తవానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కుమ్మక్కై సింగరేణిని నాశనం చేస్తున్నాయని విమర్శించారు. గతంలో బొగ్గుబ్లాకులు సింగరేణికే దక్కాలనే ఉద్దేశంతో టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ ఎవ్వరినీ పనిచేయనీయబోమని తేల్చిచెప్పిన నాయకుడు కేసీఆర్ అని గుర్తుచేశారు. డిప్యూటీ సీఎం, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెట్టాపట్టాలేసుకొని తిరుగుతూ సింగరేణిలో టెండర్లను పిలిచారని విమర్శించారు. సింగరేణిలో జరుగుతున్న అనేక కుంభకోణాలను కార్మిక క్షేత్రాలకు వచ్చి బయటపెడుతున్నందుకే మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు చేస్తున్నారని ఆయన తప్పుబట్టారు. నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డును నిర్వహిస్తామని చెప్పి, రెండున్నరేండ్లయినా పెట్టకపోవడమేమిటని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ కార్మిక క్షేత్రంలోకి వస్తే ఆ భయానికే 335 మందికి నియామకపత్రాలు ఇచ్చారని, రెండేళ్లుగా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈ పత్రాలు ఇచ్చేందుకు నలుగురైదుగురు మంత్రులు వచ్చారని, ఇదేదో ఘనకార్యమైనట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో వేలాదిమందికి ఇచ్చామని, తాము ఏనాడూ ప్రగల్భాలకు పోలేదని గుర్తుచేశారు. మెడికల్ బోర్డు పెట్టకపోగా, గతంలో చేపట్టిన 13వేల పైచిలుకు నియామకాలపై విజిలెన్స్ ఎంక్వైరీ చేస్తామని విక్రమార్క అనడం దారుణమన్నారు. ఇలా మాట్లాడిన ఆయనకు కార్మికుల ఎదుట నిలబడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. సైట్‌విజిట్ సర్టిఫికెట్ ఎందుకు పెట్టారో చెప్పాలని, బంధువులకు, అనునాయులకు, తమకు సంబంధించిన వారికి పనులు కట్టబెట్టేందుకే ఆ ఆప్షన్ పెట్టారని విమర్శించారు. సీఎం బావమరిది సృజన్‌రెడ్డికి చెందిన శోధ కన్‌స్ట్రక్షన్ 13 శాతం ఎక్సెస్ టెండర్ వేసిందని, ఆర్జీ ఓసీ-2లో 5 శాతం, ఎస్సార్పీఓసీ-2లో 8 శాతం, మణుగూరు ఓసీలో 10 శాతం, కేడీకే-3లో 8 శాతం ఎక్సెస్ టెండర్లు వేశారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 2023లో జరిగిన ఓసీ టెండర్లలో 22 శాతం లెస్ టెండర్లు పడ్డాయని గుర్తుచేశారు. రాజస్థాన్‌లోని జైసల్వేర్‌లో 1400 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ప్రపోస్ చేశారని, దానికి డీపీఆర్ గానీ, అక్కడి ప్రభుత్వంతో కొనుగోలు ఒప్పందం గానీ లేదని, పాకిస్తాన్ బార్డర్‌లో పనికిరాని స్థలం ఇస్తే పర్సెంటేజీలు ఇచ్చి కాంట్రాక్టర్లను బతికించేందుకే ఈ పనిచేశారని విమర్శించారు. సింగరేణి లాభాల వాటాను 16 నుంచి 32 శాతం కార్మికులకు పంచిన ఘనత కేసీఆర్‌ది అని గుర్తుచేశారు. కానీ, ఈ ప్రభుత్వం 2023-24లో లాభా ల వాటా రూ.4,710 కోట్లు వస్తే 33 శాతం ప్రకటించి, రూ.2,289 కోట్లు పంచారని, ఇది మోసం కాదా అని ప్రశ్నించారు. 2024-25లో రూ.6,394 కోట్ల లాభాలు వస్తే 34 శాతం వాటా ఇస్తామని ప్రకటించి, కేవలం రూ.2,360 కోట్లు పంచారని ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఇంతకంటే అన్యాయం, అక్రమం ఎక్కడైనా ఉంటుందా అని అన్నారు. మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ అనేది కార్మికుల హక్కు అని భట్టి మాట్లాడటం విడ్డూరంగా ఉందని, మరి రెండున్నరేండ్లుగా ఏం చేశారని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న మారుపేర్ల విషయంలో కమిటీ వేస్తామని అనడం సిగ్గుచేటన్నారు. మాయమాటలు చెప్పడం కాంగ్రెస్ నాయకులకు అలవాటేనని, కార్మికులకు అన్ని విషయాలూ తెలుసునని, తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

**బకాయి విక్రమార్కగా పిలవాలి..**
**-నడిపెల్లి దివాకర్‌రావు**

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదని, రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విషయాల్లో బకాయిపడ్డదని, ఆర్థిక మంత్రిగా ఉన్న భట్టి విక్రమార్కను ఇకనుంచి బకాయి విక్రమార్కగా పిలవాలని మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు ఎద్దేవా చేశారు. కాంట్రాక్టర్లకు వేలకోట్లు, కాలేజీలకు వందల కోట్లు బకాయిలుపడ్డారని ఆరోపించారు. ఉప ముఖ్యమంత్రి మంచిర్యాలకు వచ్చిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పీఎస్సార్‌ను ఆదర్శంగా తీసుకోవాలనడం విడ్డూరంగా ఉందన్నారు. అనేక అక్రమాలు, అరాచకాలు, బెదిరింపులు, దాడులకు పాల్పడుతున్న ఆయనను ఆదర్శంగా తీసుకోవాలా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరైన పనులను తామే చేసినట్లు చెప్పకోవడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.

**బ్యాంకులతో చేసుకున్న ఒప్పందమే..**
**-- మిర్యాల రాజిరెడ్డి**

సింగరేణిలో టీబీజీకేఎస్ గుర్తింపు యూనియన్‌గా ఉన్న సమయంలో ఎస్సార్పీ-3లో జరిగిన ప్రమాదంలో నలుగురు కార్మికులు మృతిచెందారని, వారికి ప్రమాద బీమా అమలు చేసినట్లు అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. బ్యాంకులతో చేసుకున్న ఒప్పందంలో భాగంగా వారి కుటుంబాలకు రూ.40 లక్షల బీమా అందిందన్నారు. ఓసీ-2లో జరిగిన ప్రమాదంలో కార్మికుడు మృతి చెందితే రూ.కోటి పరిహారం ఇచ్చినట్లు, వాస్తవానికి ఈ ఒప్పందం బ్యాంకులతో సింగరేణి సంస్థ చేసుకున్నదని, దీనిని కాంగ్రెస్ మంత్రులు తామే ఇప్పించామని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేల బోనస్ కూడా టీబీజీకేఎస్ హయాంలో చేసుకున్నదేనని, అయితే ఇంప్లిమెంట్ మాత్రం ఈ ప్రభుత్వ హయాంలో అవుతుందన్నదన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2016లో కార్మికుల పిల్లలు ఉద్యోగంలో చేరేందుకు 35 నుంచి 40 ఏండ్లకు పరిమితి పెంచారని, ఇవన్నీ మరిచి తామే చేసినట్లు ఆ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ నాయకులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, కొమురయ్య, పెట్టెం లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు నడిపెల్లి విజిత్‌రావు, గోగుల రవీందర్‌రెడ్డి, గాదె సత్యం పాల్గొన్నారు.

# ఫోర్జరీ కేసులో నలుగురు అరెస్ట్




**మెట్‌పల్లి :** మెట్‌పల్లి తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి, నకిలీ ముద్రలతో తప్పుడు పత్రాలు సృష్టించిన కేసులో రాజుల దేవీ నర్సయ్య, కలికోట వేణు, లోలపు గణేశ్, పాకాల రాకేశ్‌ను మెట్‌పల్లి పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. పట్టణంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను సీఐ సురేశ్‌కుమార్ వెల్లడించారు. మెట్‌పల్లి పట్టణంలోని ఐదో వార్డు (ఆరపేట) శివారులోని సర్వే నంబర్ 191లోని ఎనిమిది గుంటల భూమికి నకిలీ ఆబాది సర్టిఫికెట్ తయారు చేసి భూమి రిజిస్ట్రేషన్ చేసినట్టు గత నెలలో తహసీల్దార్ నీతా గుర్తించారు. ఆ తర్వాత ఫిర్యాదు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆరుగురు కలిసి తప్పుడు పత్రాలు సృష్టించినట్టు ధ్రువీకరించారు. నిందితుల వద్ద నుంచి కంప్యూటర్ పరికరాలు, రబ్బరు స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు. కాగా, కేసులో నలుగురిని అరెస్టు చేశారు. బెజ్జారపు మధుసూదన్, అంగారి శంకర్ పరారీలో ఉండగా, త్వరలోనే వీరిని పట్టుకుంటామని సీఐ వెల్లడించారు. సమావేశంలో ఎస్ఐ కిరణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అందం అభినయం ఉన్న అవకాశాలు మాత్రం లేవు..

అందం, అభినయం ఉండి అవకాశాల కోసం ఎదురుచూస్తున్న భామల్లో రెజీనా కాసాండ్రా ఒకరు. తమిళ, తెలుగు, కన్నడ భాషల్లో నటించిన ఈ అమ్మడు ఇప్పటికీ సారైనా అవకాశం కోసం ఎదురుచూస్తుంది. తెలుగులో నటించిన శివ మనసులో శృతి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. అందం, అభినయం ఉండి అవకాశాల కోసం ఎదురుచూస్తున్న భామల్లో రెజీనా కాసాండ్రా ఒకరు. తమిళ, తెలుగు, కన్నడ భాషల్లో నటించిన ఈ అమ్మడు ఇప్పటికీ సారైనా అవకాశం కోసం ఎదురుచూస్తుంది. తెలుగులో నటించిన శివ మనసులో శృతి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది జీనా కాసాండ్రా. శివ మనసులో శృతి సినిమా తర్వాత రొటీన్ లవ్ స్టోరీ , కొత్త జంట సినిమాల్లో నటించిన పాత్రల ద్వారా గుర్తింపు పొందింది. తెలుగులో చివరిగా ఉత్సవం అనే సినిమాలో నటించింది ఆ తర్వాత పెద్దగా ఎక్కడా కనిపించలేదు. రెజీనా కసాండ్రా.. ఈ అమ్మడి గురించి ప్రత్యేకంగాపరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ అందాల భామ తన గ్లామర్ తో పాటు నటన పరంగానూ మెప్పిస్తుంది. తాజాగా రెజీనా కసాండ్రా ముస్లిం కుటుంబంలో పుట్టి క్రైస్తవ మతాన్ని స్వీకరించడానికి గల కారణాన్ని వెల్లడించింది. నటి రెజీనా కసాండ్రా 1990 డిసెంబర్ 13న చెన్నైలో జన్మించింది. 9 సంవత్సరాల వయస్సులో, ఆమె పిల్లల టీవీ ఛానెల్ లో యాంకర్‌గా తన కెరీర్ ప్రారంభించింది. ఆమె ముద్దుముద్దు మాటలు అభిమానుల దృష్టిని ఆకర్షించాయి. తెలుగుతోపాటు తమిళ్ తోపాటు కన్నడ భాషలోనూ సినిమాలు చేసింది. అలాగే బాలీవుడ్ లోనూ నటించింది ఈ బ్యూటీ. హీరోయిన్ గానే కాదు స్పెషల్ సాంగ్స్ లోనూ మెప్పించింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన ఆచార్య సినిమాలో స్పెషల్ సాంగ్ లో కనిపించింది. కాగా రెజీనా సినిమాల్లోకి రాక ముందు చిన్న వయసులోనే ఓ పిల్లల టీవీ ఛానల్ లో యాంకర్ గా చేసింది. 14 సంవత్సరాల వయస్సులో రెజీనా కసాండ్రా ప్రసన్న, లైలా జంటగా నటించిన తమిళ చిత్రం 'కంద నాన్ మూ'లో లైలా చెల్లెలుగా నటించింది. ఆతర్వాత హీరోయిన్ గా మెప్పించింది. ప్రస్తుతం హిందీలో జెట్ అనే సినిమా చేస్తుంది రెజీనా. వరుసగా సినిమాలు చేసినప్పటికీ ఈబ్యూటీకి అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంటుంది.




# బలమైన సందేశంతో 'అభయ'.. 4 భాషల్లో రిలీజ్!

యోగిత భోసాలె ప్రధాన పాత్రలో రూపొందుతోన్న మహిళా సాధికారిక చిత్రం 'అభయ'. ఎన్ఎస్ఇ లిస్టింగ్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ గ్రాడియెంటే ఇన్ఫోటైన్‌మెంట్ లిమిటెడ్‌కు చెందిన ప్రముఖ నిర్మాత డా. విమల్ రాజ్ మాథుర్, ఆర్.డి.జి ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన శ్రీ రూపేష్ డి. గోహిల్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు యూసఫ్ ముజామ్మిల్ సుర్తి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా తెలుగు, హిందీ, మరాఠీ, తమిళ భాషల్లో రూపొందుతోంది. ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. పోస్టర్ చూస్తుంటే మహిళా సాధికారితపై రూపొందుతోన్న పవర్‌ఫుల్ ప్రాజెక్ట్ ఇదని అర్థమవుతోంది. ఈ సందర్భంగా గ్రాండియెంటె ఇన్ఫోటైన్‌మెంట్ లిమిటెడ్ అధినేత, నిర్మాత డా.విమల్ రాజ్ మాథుర్ మాట్లాడుతూ "'అభయ' కేవలం సినిమా మాత్రమే కాదు..సమాజానికి బలమైన సందేశం. ఈ మూవీ ద్వారా తరతరాలుగా ఎందరికో ప్రేరణగా నిలుస్తోన్న మహిళల శక్తి, పట్టుదలను సెలబ్రేట్ చేసుకోబోతున్నాం. సినిమా నాలుగు భాషల్లో రిలీజ్ కానుంది. ఈ రోజు పోస్టర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉంది. సినిమాకు సంబంధించిన వివరాలను త్వరలోనే తెలియజేస్తాం" అన్నారు. ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత, నిర్మాత శ్రీ రూపేష్ డి. గోహిల్ మాట్లాడుతూ "'అభయ' టైటిల్ పోస్టర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉంది. ఈ మూవీ ఒక అర్థవంతమైన సందేశాన్ని అందించడమే కాకుండా, బలమైన కథనం, అద్భుతమైన నటీనటులతో రూపొందింది. ఈ ప్రేరణాత్మక సినిమాటిక్ అనుభవాన్ని త్వరలోనే దేశవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రావటానికి సన్నాహాలు చేస్తున్నాం" అన్నారు. ఈ చిత్రంలో యోగిత భోసాలె ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఈ సినిమాలో ఇంకా మోహన్ జోషి, గణేష్ యాదవ్, కమలేష్ సావంత్, అనికేత్ కేల్‌కర్, రోహిత్ కోకటి, ఉమేష్ బోల్కె, డా.సంజీవ్ కుమార్ పాటిల్, హర్ష్ నికమ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# ప్రభాస్‌తో బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ భారీ ప్లాన్ .. ఫ్యాన్స్‌లో అంచనాలు పెంచుతున్న క్రేజీ కాంబో!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత బిజీ హీరోగా కొనసాగుతున్నారు. 'బాహుబలి'తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రెబల్ స్టార్, 'సలార్', 'కల్కి 2898 ఏడీ' వంటి భారీ చిత్రాలతో తన మార్కెట్‌ను మరింత విస్తరించారు. ఇలాంటి సమయంలో ప్రభాస్‌కు సంబంధించిన ఓ కొత్త వార్త ఫిలింనగర్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. బాలీవుడ్‌లో వరుస విజయాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు ఆదిత్య ధర్, ప్రభాస్‌తో ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ తెరకెక్కించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రాథమిక స్థాయి చర్చలు కూడా జరిగినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అధికారిక ప్రకటన ఇంకా వెలువడకపోయినా, ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. భారీ యాక్షన్, దేశభక్తి నేపథ్య కథలు, ఎమోషనల్ డ్రామాలను అద్భుతంగా తెరకెక్కించడంలో ఆదిత్య ధర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన దర్శకత్వంలో రూపొందిన చిత్రాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మరోవైపు ప్రభాస్ స్క్రీన్ ప్రెజెన్స్, భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు, పాన్ ఇండియా ఇమేజ్‌కు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తే అది కేవలం ఇండియాలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా భారీ అంచనాలు సృష్టించే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ప్రభాస్‌ను ఒక కొత్త యాక్షన్ అవతార్‌లో ఆదిత్య ధర్ చూపిస్తే బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు నమోదయ్యే అవకాశముందని చర్చ జరుగుతోంది. అయితే ఈ క్రేజీ కాంబో వెంటనే పట్టాలెక్కే అవకాశాలు కనిపించడం లేదు. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో ఇప్పటికే పలు భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న 'ఫౌజీ' చిత్రంలో ప్రభాస్ నటిస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్-లవ్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో ఇమాన్వి ఇస్మాయిల్ హీరోయిన్‌గా కనిపించనున్నారు.అలాగే దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించనున్న 'స్పిరిట్' కూడా ప్రభాస్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒకటిగా భావిస్తున్నారు. మరోవైపు 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్, 'సలార్ 2' చిత్రాలు కూడా నిర్మాణ దశలో ఉన్నాయి. దీంతో ప్రభాస్ షెడ్యూల్ వచ్చే రెండేళ్ల వరకు పూర్తిగా బిజీగా ఉండే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

# అవకాశాలు ఫుల్లు హిట్లు మాత్రం నిల్లు.. సాలిడ్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న శ్రీలీల

అందాల భామ శ్రీలీల.. తెలుగు సినీప్రియులకు పరిచయం అక్కర్లేనిపేరు. చేసింది తక్కువ సినిమాలే అయిన విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ అందాల భామ. తెలుగులో పెళ్లి సందణ సినిమాతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తొలి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. అందాల భామ శ్రీలీల.. తెలుగు సినీప్రియులకు పరిచయం అక్కర్లేనిపేరు. చేసింది తక్కువ సినిమాలే అయిన విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ అందాల భామ. తెలుగులో పెళ్లి సందణ సినిమాతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తొలి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత ధమాకా సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ సినిమాలో తన నటనతో ఆకట్టుకుంది శ్రీలీల.

ఈ మూవీ తర్వాత తెలుగులో శ్రీలీలకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ధమాకా సినిమా తర్వాత అనేక ప్రాజెక్ట్స్ చేసినప్పటికీ ఆ స్థాయిలో హిట్టు మాత్రం రాలేదు. కానీ వరుసగా ఆఫర్స్ మాత్రం అందుకుంటుంది. అందం, అభినయంతోపాటు ఎనర్జిటిక్ డ్యాన్స్ తో ఆకట్టుకుంది. దీంతో తెలుగులో వరుస అవకాశాలు అందిపుచ్చుకుంది. ఓవైపు స్టార్ హీరోలకు జోడిగా నటిస్తూనే.. మరోవైపు కుర్రహీరోలస సరసన నటించింది. అయితే కొన్నాళ్లుగా ఈ బ్యూటీ నటించిన చిత్రాలు తెలుగులో ఫ్లాప్ అవుతున్నాయి. దీంతో ఇప్పుడు ఈ బ్యూటీ సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. అయితే వరుసగా ఫ్లాపులు వస్తున్నప్పటికీ శ్రీలీల డిమాండ్ మాత్రం తగ్గడం లేదు. ఇటీవలే పరాశక్తి సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. శివకార్తికేయన్ హీరోగా నటించిన ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది. తెలుగులో ఈ అమ్మడు ఇప్పటివరకు పది సినిమాల్లో నటించింది. వాటిలో హిట్ అయినవి రెండే రెండు సినిమాలు అందులో ఒకటి ధమాకా అయితే మరొకటి భగవంత్ కేసరి సినిమా.. అయితే భగవంత్ కేసరి సినిమా బాలయ్య ఖాతాలోకి వెళ్ళిపోయింది. ఇటీవలే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో నటించింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది. దాంతో ఈ అమ్మడికి తెలుగులో ఆఫర్స్ తగ్గాయి. ప్రస్తుతం శ్రీలీల అవకాశాల కోసం ఎదురుచూస్తుంది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది శ్రీలీల. ఈ చిన్నదాని ఫోటోలకు ఫిదా అవుతున్నారు కుర్రకారు.



Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223